Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

శనివారం 14 సెప్టెంబర్ 2024 | విజయవాడ | సంపుటి: 01 - సంచిక : 95 | పేజీలు : 12 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



ఏచూరి సీతారంకు నివాళులు

RS PUBLICATIONS
irspublications12@gmail.com

# మహిళలకు.. నెలకు రూ.3 వేలు

- యువతకు ఒక లక్ష ఉద్యోగాలు
- మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.5 లక్షల వడ్డీలేని రుణం
- ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా కవరేజ్
- ప్రతి వ్యక్తికీ రేషన్ బియ్యం 11 కేజీలకు పెంపు
- జమ్మూకాశ్మీర్‌కు కాంగ్రెస్ ఐదు వాగ్దానాలు

శ్రీనగర్ -సూర్య వాస్తవం

జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీలు దగ్గరపడుతుండటంతో రాజకీయ పార్టీల ప్రచారాలు ఊపందుకున్నాయి. ఎన్నికల మ్యానిఫెస్టోల్లో హామీలతో అక్కడి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఐదు వాగ్దానాలను చేసింది. వీటిని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) కూటమి విజయం సాధిస్తే ఈ ఐదు గ్యారెంటీలను అమలు చేస్తామని ఆయన వాగ్దానం చేశారు. ”మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.5 లక్షల వడ్డీలేని రుణం అందిస్తాం. ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కవరేజ్ ఉంటుంది. కాంగ్రెస్-ఎన్‌సీ ప్రభుత్వం వస్తే.. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హౌదా వస్తుంది. అందుకోసం పోరాడుతాం. మహిళలకు ప్రతి నెలా రూ.3 వేలు స్టైఫండ్ అందిస్తాం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి వ్యక్తికీ రేషన్ బియ్యాన్ని 11 కేజీలకు పెంచుతాం” అని దక్షిణ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే అన్నారు. జమ్మూకాశ్మీర్‌కు అసెంబ్లీ, లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉభయ సభలు పునరుద్ధరించబడతాయని ఆయన హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే ఒక లక్ష ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. బీజేపీ జమ్మూకాశ్మీర్ ప్రజలను పేదవారిగా ఉంచాలనుకుంటున్నదని ఆరోపించారు. పర్యాటకం, ఉత్పత్తి, ఉద్యోగ, పారిశ్రామిక వృద్ధిని పెంచటం పైనే తాము దృష్టిని సారించబోతున్నట్టు ఖర్గే చెప్పారు. మూసివేయబడిన అన్ని స్కూళ్లను తెరుస్తామనీ, కాశ్మీరీ పండిట్‌ల పునరావాసాన్ని పరిష్కరిస్తామని ఆయన అన్నారు. జమ్మూకాశ్మీర్‌లోని ఓబీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కుల విషయంలో ఆయన హామీనిచ్చారు. జమ్మూకాశ్మీర్‌లో ఈనెల 18, 25, అక్టోబర్ 1న మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరగనున్న విషయం విదితమే. ఓట్ల లెక్కింపు అక్టోబర్ 8న జరిగి తుది ఫలితాలు వెలువడనున్నాయి.

## ప్రణతి షిండేతో రాహుల్ వివాహం



ముంబై-సూర్య వాస్తవం

ఎవరైనా పెళ్లి చేసుకుంటున్నారంటే తోటి స్నేహితులకు, కుటుంబ సభ్యులకు చాలా ఆసక్తి ఉంటుంది. అమ్మాయి ఎవరు? ఎక్కడ ఉంటుంది? అనే వివరాల కోసం వెంటనే ఆరాధిస్తారు. అలాగే సినీ ఇండస్ట్రీకి చెందిన సెలబ్రెటీల పెళ్లి విషయం రాగానే వెంటనే వారు చేసుకోబోయేది ఎవరు? అని తెలుసుకునేందుకు ట్రై చేస్తారు. అయితే రాజకీయ నాయకుల పెళ్లిళ్ల గురించి పెద్దగా పట్టించుకోరు. కానీ మోస్ట్ ఎల్జిబుల్ బ్యాచ్‌లర్, కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ పెళ్లి విషయం అనగానే దేశ వ్యాప్తంగా చర్చ సాగుతూ ఉంటుంది. ఎందుకంటే దేశంలో ప్రధాన ప్రతిపక్ష నేతగా కొనసాగుతున్న రాహుల్ గాంధీ వయసు మీద పడుతున్నా పెళ్లి గురించి ఎవరైనా అడిగితే సమాధానం దాటవేస్తూ వస్తున్నారు. కానీ తాజాగా ఆయన గురించి ఓ ఆసక్తి కర చర్చ సాగుతోంది. తొందర్లోనే ఓ రాజకీయ నాయకుడి కూతురును వివాహం చేసుకోబోతున్నారన్న

- మిగతా 2లో..

## మరో చరిత్ర సృష్టించిన స్పేస్ ఎక్స్



న్యూయార్క్-సూర్య వాస్తవం

స్పేస్‌ఎక్స్ చరిత్ర సృష్టించింది. అంతరిక్షంలో తొలిసారి ప్రైవేట్ స్పేస్‌వాక్‌ను నిర్వహించింది. 'పొలారిస్ డాన్' మిషన్‌లో భాగంగా స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ద్వారా మంగళవారం నలుగురు నింగిలోకి వెళ్లారు. వారిలో ఒకరైన ప్రముఖ వ్యాపారవేత్త జేర్డ్ ఇస్సాక్‌మన్ గురువారం తొలుత క్యాప్సూల్ నుంచి బయటకు వచ్చి స్పేస్‌వాక్ నిర్వహించారు. ప్రొఫెషనల్ వ్యోమగాములు కాకుండా.. అంతరిక్షంలో స్పేస్‌వాక్ నిర్వహించిన తొలి వ్యక్తిగా ఇస్సాక్‌మన్ చరిత్ర సృష్టించారు. అనంతరం స్పేస్‌ఎక్స్ ఇంజినీర్ సారా గిల్లిస్ ఆయన్ను అనుసరించారు. అంతరిక్ష నడకను 30 నిమిషాల పాటు నిర్వహించారు.వీరికి రెండు గంటలు సమయం పట్టింది. స్పేస్‌వాక్ సందర్భంగా మస్క్ సంస్థ తయారుచేసిన స్పేస్‌సూట్‌ను వారు పరీక్షించారు. ఐసాక్‌మన్ అంతరిక్షంలో నడుస్తోన్న ఫొటోను మస్క్ ఎక్స్‌లో పోస్ట్

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



## దులీఫ్ ట్రోఫీలో కుప్పకూలిన ఇండియా-డీ

- ఇండియా-ఏ బౌలర్ల ధాటికి 183 ఆలౌట్
- ఇండియా-సీ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ 525 ఆలౌట్
- ధీటుగా ఆడుతున్న ఇండియా బీ 124/0

అనంతపురం స్పోర్ట్స్-సూర్య వాస్తవం

ఇండియా-ఏ బౌలర్ల ధాటికి ఇండియా-డీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 183 పరుగులకు కుప్పకూలింది. ఇండియా ఏ జట్టుకు 107 తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఇండియా-ఏ జట్టు బ్యాచ్స్‌మెట్లు ప్రతమ్ సింగ్, మయాంక్ అగర్వాల్ అర్ధ సెంచరీలు చేశారు. మరో మ్యాచ్‌లో ఇండియా-సీ జట్టు భారీ స్కోర్ చేసింది. ఇండియా-బీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ధీటుగా జవాబిచ్చింది. శుక్రవారం అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో ఉన్న రెండు మైదానాల్లో రెండో రౌండ్ దులీప్ ట్రోఫీ మ్యాచ్‌లో భాగంగా ఇండియా-ఏ, ఇండియా-డీ, ఇండియా-బీ, ఇండియా-సీ జట్లు తలపడ్డాయి.

### రాణించిన అఖీబ్, ఖలీల్

ఇండియా ఏ జట్టు బౌలర్లు ఖలీల్ అహ్మద్, అఖీబ్

- మిగతా 2లో..

## కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు



హైదరాబాద్-సూర్య వాస్తవం

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. దీంతో సహజంగానే బీఆర్ఎస్ నేతలు అధికార పార్టీవైపు చూస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దానం నాగేందర్ సికింద్రాబాద్ ఎంపీగా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మరో ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై గులాబీ నేతలు స్పీకర్‌పై ఫిర్యాదు చేశారు. తర్వాత కోర్టులో పటిషన్ వేశారు. విచారణ జరిపిన హైకోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నెల రోజుల్లో విచారణ ప్రారంభించాలని అసెంబ్లీ సెక్రెటరీని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. స్పీకర్ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో స్పీకర్ పీఏసీ చైర్మన్, సభ్యులను నియమించారు. చైర్మన్ పదవిని పార్టీ

- మిగతా 2లో..

## ప్రణతి షిండేతో
# రాహుల్ వివాహం

(మొదటి పేజీ తరువాయి)
ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ జాతీయ నేత రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తున్నాడు.ఒకప్పుడు ఆయన రాజకీయాల్లో పనికి రాడు అని అన్నవారు.. ఇప్పుడు ఆయన గురించి ప్రత్యేకంగా చర్చించుకుంటున్నారు. ఎందుకంటే ఎన్ని అడ్డంకులు, ఇబ్బందులు వచ్చినా కాంగ్రెస్ పార్టీని దేశ వ్యాప్తంగా తీసుకెళ్తూ కాపాడుతూ వస్తున్నాడు. అయితే ఇదే క్రమంలో రాహుల్ పెళ్లి ప్రస్తావన పై కూడా జోరుగా చర్చ సాగుతూ ఉంటుంది. తాను ప్రధాని అయిన తరువాతే పెళ్లి చేసుకుంటాడని రాహుల్ నిర్ణయం అని కొందరు అన్నారు. కానీ ఆ మధ్య లండన్ లో ఓ అమ్మాయితో కలిసి ఉన్న ఫొటోతో రకరకాలుగా ప్రచారం చేశారు. తాజాగా రాహుల్ ను ఓ అమ్మాయి పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రచారం జరగుతోంది.అయితే ఆమె ఎవరో కాదు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ షిండె కుమార్తె. ఆమె పేరు ప్రణతి షిండే. ప్రస్తుతం షోలాపూర్ ఎస్సీ నియోజకవర్గం నుంచి ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్న ఈమెతో కలిసి రాహుల్ జోడో యాత్రలో కలిసి కనిపించారు. అంతేకాకుండా ఎంపీగా గెలిచిన తరువాత ప్రణతి షిండే రాహుల్ ను స్వయంగా ఇంటికి ఆహ్వానించించారు కూడా. ఇదే కాకుండా మే 13న రాయబరేలిలో జరిగిన ర్యాలీలో ప్రణతి షిండేను కొందరు రాహుల్ ను పెళ్లి చేసుకుంటారా? అని ప్రశ్నలు కూడా వేశారు. దీంతో ఆ సమాధానం రాహుల్ ఇవ్వాలని చెప్పిందదంట. దీంతో రాహుల్ ను పెళ్లి చేసుకునేందుకు ప్రణతి ఇష్టంగా ఉన్నట్లు కొందరు చెబుతున్నారు. కానీ రాహుల్ నుంచి మాత్రం ఎటువంటి సమాధానం లేదు. కానీ ఈ ప్రచారం పై రాహుల్ ఎలా స్పందిస్తారోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే గత 20 నుంచి 30 ఏళ్లుగా రాహుల్ ఎవరిని పెళ్లి చేసుకుంటారోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొందరు తండ్రి లాగే రాహుల్ విదేశీ అమ్మాయిని పెళ్లి చేసుకుంటారని అన్నారు. మరికొందరు మాత్రం ఇండియన్ అమ్మాయినే పెళ్లాడుతారని చెప్పారు. మొత్తంగా రాహుల్ ఎవరిని పెళ్లి చేసుకుంటారో చూడాలి. ఒకవేళ రాహుల్ దీనిపై సానుకూలంగా స్పందిస్తారా? లేదా? అనేది ఆసక్తిగ మారింది.

## మరో చరిత్ర
# సృష్టించిన స్పేస్ ఎక్స్

(మొదటి పేజీ తరువాయి)
చేశారు. భూమి నుంచి బయలుదేరిన 15 గంటల తర్వాత 1400.7 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకొని పొలారిస్ డాన్ మిషన్ అరుదైన మైలురాయిని అందుకుంది. కాగా, 'అంతరిక్షం నుంచి తిరిగి వచ్చినప్పుడు మనందరికీ చాలా పని ఉంది, కానీ ఇక్కడ నుంచి భూమి ఖచ్చితంగా పరిపూర్ణ ప్రపంచంలా కనిపిస్తుంది' అని ఇస్సాక్‌మన్ వ్యాఖ్యానించారు.విజయవంతమైన ఈ మిషన్ నాసా వంటి ప్రభుత్వ ఏజెన్సీలకు చెందిన ప్రొఫెషనల్ వ్యోమగాములకు అంతరిక్ష ప్రయాణం ఇకపై ప్రత్యేకం కాదని నొక్కి చెబుతుంది. ఒకప్పుడు స్పేస్‌వాక్‌లో వ్యోమగాములను అంతరిక్షం శూన్యంలో సూట్‌ల మాత్రమే రక్షణ కల్పించేవి. వాణిజ్య మిషన్‌లలో భాగంగా స్పేస్‌ఎక్స్ చేపట్టి పొలారిస్ సిరీస్మూడు మిషన్లలో ఇది మొదటిది. అంగారక గ్రహానికి మానవులను పంపాలనే మస్క్ ప్రాజెక్ట్‌కు మద్దతు ఇచ్చేలా సాంకేతిక పురోగతిని వేగవంతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.ఇక, తొలి వాణిజ్య స్పేస్‌వాక్ విజయవంతం కావడంపై నాసా అడ్మినిస్ట్రేటర్ బిల్ నెల్సన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం అంతరిక్ష వాణిజ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, చైతన్యవంతమైన అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను నిర్మించాలనే దీర్ఘకాలిక లక్ష్యాన్ని చేరుకోడానికి తోడ్పడుతుందని ఆయన అన్నారు.

# పవన్‌కల్యాణకు పాలన గురించి తెలియదు
### - వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్



**అమరావతి-సూర్య వాస్తవం:** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏపీలో భారీ వర్షాలు, వరదలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని వైసీపీ అధినేత , మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజక వర్గంలో వరదలకు నష్టపోయిన గ్రామాలను జగన్ శుక్రవారం సందర్శించి, బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. బాధితులను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అబద్దాలు చెప్పడంలో చంద్రబాబు గ్లోబల్‌కు తమ్ముడు అవుతారని విమర్శించారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన పవన్‌కల్యాణ్ కు పాలన గురించి ఏమీ తెలియదని ఆయన సినిమా ఆర్టిస్ట్ ) అయితే చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అని ఎద్దేవా చేశారు. ఏలేరు రిజర్వాయర్ కింద వరదలొస్తాయని తెలిసినా ప్రజలను అప్రమత్తం చేయలేదని పేర్కొన్నారు. రిజర్వాయర్ మేనేజ్‌మెంట్‌ను పట్టించుకోలేదని, ఇది ప్రకృతి సృష్టించిన విలయం కాదని , మ్యాన్‌మేడ్ ఫ్లడ్ అని అన్నారు. ప్రభుత్వం బాధ్యత లేకుండా ప్రవర్తిస్తుందని, ప్రజల పట్ల మానవత్వం చూపడం లేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు రైతులకు రైతుబీమా, రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీలు అందించలేదని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఏది జరిగినా జగన్ కారణమంటూ జగన్ నామాన్ని జపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. బాధితులను ఆదుకోవడంతో ప్రభుత్వం కేవలం ఫొటోలకే పరిమితమైందని ఆరోపించారు.

## కాంగ్రెస్ పార్టీ
# వ్యూహాత్మకంగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)
మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాందీకి ఇవ్వడం మరింత చర్చనీయాంశమైంది.ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విషయంలో కాంగ్రెస్ ప్రత్యేక వ్యూహం అనుసరిస్తోందా? అందులో భాగమే అరికపూడి గాంధీ పీఏసీ ఛైర్మన్ ఎంపికా? ప్రతిపక్ష ఎమ్మెల్యేగా పరిగణించి ఎంపిక చేసినట్టు స్పీకర్ చేసిన ప్రకటన దేనికి సంకేతం? మిగతా 9 మందిని అలాగే ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా పరిగణిస్తారా? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ. కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విషయంలో నాలుగు వారాల్లో సరైన నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో సర్వత్రా ఇదే చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ అరికపూడి గాంధీ ఎంపిక నిర్ణయం రాజకీయ సంచలనం సృష్టించింది. అసలు స్పీకర్ ఏ ప్రాతిపదికన ఈ నిర్ణయం తీసుకున్నారు.. దీని వెనుక ఉన్న పొలిటికల్ ఈక్వేషన్ ఏంటా అని ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి స్పీకర్ తీసుకోబోయే నిర్ణయానికి ఏమైనా లింక్ ఉందా అన్న చర్చ కూడా ఉంది.కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యూహాత్మకంగానే అడుగులు వేస్తున్నట్టు సమాచారం. వివిధ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలపై అనర్హత కేసులను స్టడీ చేసినట్టు తెలుస్తోంది. అయితే వ్యూహాత్మకంగా ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్ ఎంపిక సాగినట్టు తెలుస్తోంది. స్పీకర్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు చాలా అనుమానాలకు తావిస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 10 మంది బీఆర్ఎ ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరారు. అందులో అరికపూడి గాంధీ ఒకరు. పీఏసీ ఛైర్మన్ గా ఎన్నికైన అరికపూడి గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఐతే మరి మిగితా 9 మంది తొమ్మిది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ వాళ్ల.. లేక కాంగ్రెస్ వాళ్లా అనేది ఇప్పుడు జరుగుతున్న చర్చ. ఈ పది మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే కొనసాగుతారా.. అనే సందేహం అందరిలో మెదులుతుంది. అయితే సడన్‌గా ఎమ్మెల్యేలు ఇలా స్టాండ్. మార్చడానికి ఒక బలమైన కారణం లేకపోలేదు. ప్రస్తుతం ఎమ్మెల్యేల అనర్హత అంశం నెల రోజుల్లో స్పీకర్ ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా ఈ పరిణామం కాస్త రాజకీయంగా ప్రకంపనలు రేపుతుంది. అంటే కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యలను అనర్హత నుంచి బయట పడేసేందుకే కాంగ్రెస్ ఈ వ్యూహం అమలు చేస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

# వేణుస్వామిపై కేసు నమోదు

**హైదరాబాద్-సూర్య వాస్తవం**
వివాదాస్పద జ్యోతిష్కుడు వేణుస్వామికి చిక్కులు వచ్చి పడ్డాయి. ఆయనపైకేసు నమోదు చేయాలని జూబ్లీహిల్స్ పోలీసులకు 17వ మెట్రో పాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రజలను జాతకాల పేరుతో వేణుస్వామి మోసం చేస్తున్నారని ప్రధాని ఫోటోను మార్ఫింగ్ చేసి తప్పుదోవ పట్టించారని ఓ ప్రముఖ టీవీ చానల్ లో పని చేసే జర్నలిస్టు మూర్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. వేణుస్వామి చేస్తున్న మోసాలను వెలుగులోకి తెచ్చిన తనపై కుట్ర పన్నారని ..తనకు హాని తలపెట్టాలని చూస్తున్నాడని పిటిషన్ లో పేర్కొన్నారు. మూర్తి వాదనలతో ఏకీభవించిన కోర్టు వేణుస్వామిపై కేసు నమోదు చేసి విచారణ జరపాలని జూబ్లీహిల్స్ పోలీసులను ఆదేశించింది.ఇటీవల తెలుగు సినీ హీరో నాగ చైతన్య, హీరోయిన్ శోభిత ధూళిపాళ్ల ఎంగేజ్ మెంట్ చేసుకున్నారు. ఆ తర్వాత వేణు స్వామి వారి జాతకం అంటూ వీడియో రిలీజ్ చేశారు. పెళ్లి చేసుకున్నా విడిపోతారని ఆయన జాతకం చెప్పారు. వేణు స్వామి తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆయన



జాతకం ఎలా ఉందో.. ఆయనకు తెలుసా అని ప్రశ్నించడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఆయన గతంలో జాతకాల పేరుతో అనేక మందిని మోసం చేశారని.. నగ్నపూజలు చేయించారని కొన్ని ఆధారాలతో ప్ర ముఖ టీవీ చానల్‌లో జర్నలిస్టు మూర్తి బయట పెట్టారు. అయితే తనను బెదిరించి తన వద్ద డబ్బులు వసూలు చేయడానికే ఈ కథనాలు వేస్తున్నారని.. తనను మూర్తి ఐదు కోట్లు అడిగారని వేణు స్వామితో పాటు ఆయన భార్య ఆరోపణలు చేశారు. ఆ సందర్భంగా ఓ ఆడియో టేపును వినిపించారు. అయితే ఇదంతా మూర్తి తనపై చేస్తున్న కుట్రగా భావించి అప్పట్నుంచి వేణు స్వామికి సంబంధించిన అనేక అంశాలు బహిర్గతం చేశారు. వారు బయట పెట్టినఆడియో టేప్ లో మాట్లాడుకున్న ?వారు కూడా వేణు స్వామి సన్నిహితులేనని ఫోటోలుబయట పెట్టారు. వేణు స్వామికి ఉన్న కోట్లాది ఆస్తులు ఓ యూపీకి చెందిన గ్యాంగ్ స్టర్ రాజకీయ నాయుకుడి బినామీ అని ఆరోపించారు. ఇలా వరసుగా ఆరోపణలు చేస్తూనే వస్తున్నారు. ఈ క్రమంలో తనపై తప్పుడు ఆరోపణలు చేశారని పోలీసులకూ పిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేయకపోవడంతో కోర్టునూ ఆశ్రయించారు. కోర్టు ద్వారా వేణు స్వామిపై కేసు నమోదు చేయిస్తున్నారు. ఆయన చేసిన మోసాలన్నింటికీ ఆధారాలను పోలీసులకు సమర్పించి జైలుకు పంపిస్తానని మూర్తి సవాల్ చేస్తున్నారు. తనపై చేసిన ఆరోపణల్ని నిరూపించాలని వేణు దంపతులను మూర్తి డిమాండ్ చేస్తున్నారు.

# అన్ స్టాపబుల్ హైడ్రా..!

**హైదరాబాద్-సూర్య వాస్తవం**
రోజురోజుకు విమర్శలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం, అధికారులపై ఒత్తిడి అంతకన్నా పెరుగుతోంది. ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ అంతకన్నా ఎక్కువవుతుంది. మరి హైడ్రా కంటిన్యూ అవుతుందా ? ఇక అటకెక్కిస్తారా? అనేవే ప్రశ్నలు. వీటిపైనే తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో తెగ ప్రచారం జరుగుతోంది. మరి తర్వాత జరగబోయేది ఏంటి?శషభిషలు లేవు.. అంతా క్రిస్టల్ క్లియర్. బతిలాడినా.. వేడుకున్నా.. భయపెట్టినా.. బెదిరించినా.. తగ్గేదేలే.. వెనకడుగు వేసేదేలే. ఏ లక్ష్యంతో అయితే హైడ్రాను ప్రారంభించామో.. ఆ లక్ష్యం నెరవేరే వరకు ముందుకు సాగడమే తప్ప.. వెనకడుగు వేసేది లేదు. ఇందులో మీకు ఎలాంటి డౌట్స్ అవసరం లేదు. ఇలా ఉన్నది ఉన్నట్టు.. ముఖం మీద కొట్టినట్టు చెప్తేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. హైడ్రా ఇక నుంచి ముందుకే వెళ్తుంది తప్ప.. ఆగిపోవడం అనే ప్రశ్నే లేదంటున్నారు.కాస్త బాధగా.. మరికాస్త నష్టం చేకూర్చినా.. కొందరికి నష్టం జరిగినా.. హైడ్రా దూకుడుగా ఉండాల్సిందే. ఎందుకంటే హైడ్రా దూకుడుగా ఉంటేనే.. చెరువులను చెర పట్టిన వారి పీడ విరగడవుతుంది. భూములు ఫ్రీ అవుతాయి. వారి ప్రవాహానికి ఎలాంటి అడ్డు అదుపు ఉండదు. లేదంటే ఇప్పుడు జరుగుతున్న ఉపద్రవాలను చూస్తూనే ఉన్నాం కదా. ఇదే విషయాన్ని చెబుతున్నారు సీఎం రేవంత్.కొన్ని రోజులుగా ఓ చర్చ నడుస్తోంది. ఇక హైడ్రా పని అయిపోయింది.. దాన్ని మెల్లిమెల్లిగా నిర్వీర్యం చేస్తారని, కానీ వారి అనుమానాలన్నీ ఇప్పటికే పటాపంచలయ్యి ఉంటాయి. దీనికి కొనసాగింపుగా మరికొన్ని డిటెయిల్స్ రిలీజ్ చేసింది హైడ్రా. ఇప్పటి వరకు 23 ప్రాంతాల్లో ఆక్రమణలను కూల్చేశామని చెప్పింది హైడ్రా. అంతేకాదు.. మొత్తం 262 అక్రమ కట్టడాలను నేలమట్టం చేసి.. 111 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. కాబట్టి.. పని ఎక్కడా ఆగలేదు. అయితే రేవంత్ ఆలోచన హైడ్రాతో ఆగిందా?నిజానికి మూసీ నది సుందరీకరణపై అధికారంలోకి వచ్చినప్పుడే ఫోకస్ చేశారు సీఎం రేవంత్. లండన్‌లోని థేమ్స్ నది తరహాలో మూసీని డెవలప్ చేయాలనుకుంటున్నారు. ఇప్పటికే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. ఇప్పుడు అదే విషయాన్ని మరోసారి



గుర్తు చేస్తున్నారు రేవంత్.ఆక్రమణల విషయంలో జాలి, దయ అవసరం లేదంటున్నారు రేవంత్. ఎందుకంటే.. ఒక్కసారి కాంప్రమైజ్ అయితే అసలు లక్ష్యం నీరుగారిపోతుంది. అందుకే డైరెక్ట్‌గా హెచ్చరిస్తున్నారు. మీ అక్రమ నిర్మాణాలను మీరే కూల్చేయాలి. లేదంటే మేమే వచ్చి కూల్చేస్తామంటున్నారు. ఇది హైడ్రా విషయంలో ఇచ్చిన క్లారిటీ. ఇక మూసీ చుట్టుపక్కల ఉన్న నిర్మాణాల విషయంలో మాత్రం ఆయన కాస్త జాలి చూపించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో గుడిసెలు వేసుకున్నవారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామన్నారు. నిజానికి చాలా మంది మూసీ పరివాహక ప్రాంతంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. అందుకే వారి సౌలభ్యం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆక్రమణల విషయంలో అష్టదిగ్బంధనం చేస్తున్నారు సీఎం రేవంత్. ఆక్రమణలు కూల్చేస్తున్నారు. కొత్త నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదు. ఇదే సమయంలో.. ఈ ఆక్రమణలకు వంతపాడిన వారి భరతం కూడా పడుతున్నారు. అంతేకాదు హైడ్రాను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు మొదలయ్యాయి. హైడ్రాకు ప్రత్యేకంగా పోలీస్ అధికారులను కేటాయించారు. 15 మంది సీఐ స్థాయి అధికారులు. 8 మంది ఎస్ఐ స్థాయి అధికారులు ఇప్పుడు హైడ్రా కోసం పనిచేయనున్నారు. కాబట్టి.. అన్‌స్టాపబుల్‌గా హైడ్రా ముందుకు వెళ్లడమే కానీ.. ఆగే సవాలే లేదు.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.in

## సంపాదకీయం

# ఆర్థికంగా రాణిస్తున్న భారత్

రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధం చాలా దేశాల ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసింది. కానీ భారత్ మాత్రం ఈ విపత్కర పరిస్థితుల్లోనూ మెరుగ్గా రాణించింది. పలు దేశాలకు అండగా నిలుస్తూ.. ఆర్థికంగా స్థిరంగా కొనసాగుతోంది. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత్.. స్థిరంగా ఉండేందుకు ప్రధాన కారణం దౌత్యపరమైన అవగాహన. యూరోపియన్ దేశాలకు రష్యా చమురు సరఫరాను నిలిపివేసిన తర్వాత.. ఇతర వనరులను వెతికే పనిలో పడ్డారు. దీని కారణంగా ప్రపంచ మార్కెట్‌లో చమురు డిమాండ్ విపరీతంగా పెరిగింది. అలాగే చమురు ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీని ప్రభావం భారత్‌పై కూడా ప్రత్యక్షంగా పడింది. ద్రవ్యోల్బణం, దిగుమతుల సంక్షోభం ఏర్పడింది. దీనికి కారణంగా భారత్ తన చమురు సరఫరాలో 80 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దౌత్యం ద్వారా ఈ విపత్కర పరిస్థితుల్లో నిలదొక్కుకుంది. పాశ్చాత్య దేశాలతో తమ బంధాన్ని సమతుల్యం చేస్తూ భారతదేశం చమురును దిగుమతి చేయడం ప్రారంభించింది. ఫలితంగా ప్రపంచ సంక్షోభం ఉన్నప్పటికీ దేశ ప్రభుత్వం స్థిరంగా ఉంది. రష్యాపై వివిధ దేశాల నుంచి అనేక ఆంక్షలు ఉన్నప్పటికీ, భారతదేశం చౌకగా చమురును కొనుగోలు చేస్తూ వస్తోంది. ఇది భారతదేశ ఆర్థిక కోణాన్ని మరింతగా పెంచింది. దీని వల్ల దేశీయ ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది.మరోవైపు రష్యా–ఉక్రెయిన్ యుద్ధం చమురు ధరలపై ప్రధానంగా ప్రభావం చూపింది. దీని కారణంగా చమురు ధరల్లో హెచ్చుతగ్గులు కనిపించాయి. ఈ పరిస్థితి భారతదేశానికి పెద్ద సవాలుగా మారింది. కానీ రష్యా నుంచి తక్కువ ధరకు చమురును కొనుగోలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఈ విపత్కర పరిస్థితిని అదుపులో ఉంచింది. దీని వల్లే దేశంలో చమురు ధరలు కంట్రోల్‌లో ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు బ్రెక్సిట్, కరోనావైరస్, దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య కలహాలు సవాళ్లుగా కనిపిస్తున్నప్పటికీ, రానున్న దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అంచనా. ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా వృద్ధి రేటుని 26 శాతంగా అంచనా వేసినప్పటికీ, 2050 నాటికి ప్రపంచ మార్కెట్ ప్రస్తుతం ఉన్న స్థాయి కన్నా రెట్టింపు కావచ్చు.ఈ ఎదుగుదలతో పాటు ప్రపంచంలో అనేక మార్పులు కూడా చోటు చేసుకుంటాయి. భవిష్యత్ ఎలా ఉంటుందనే విషయాన్ని కచ్చితంగా చెప్పలేకపోయినప్పటికీ, అత్యధిక మంది ఆర్థిక వేత్తలు మాత్రం నేడు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లే రేపటి ఆర్థిక సూపర్ పవర్లనే విషయాన్ని ఏకాభిప్రాయంతో చెబుతున్నారు.ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ (పీడబ్ల్యూసీ) అంతర్జాతీయ సంస్థ విడుదల చేసిన 'ది వరల్డ్ ఇన్ 2050' నివేదిక ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న జాబితాలో ఉన్న 7 దేశాలలో 6 దేశాలు ఇంకో 30 ఏళ్లలో అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరుతాయని పేర్కొంది. అమెరికా (రెండవ స్థానం నుంచి 3వ స్థానానికి), జపాన్ (4 నుంచి 8వ స్థానానికి) జర్మనీ (5 నుంచి 9 వ స్థానానికి) పడిపోతాయని వ్యాఖ్యానించింది. వియత్నాం, ఫిలిప్పీన్స్, నైజీరియా లాంటి ఆర్థిక వ్యవస్థలు కూడా మరో 30 ఏళ్లలో గణనీయంగా అభివృద్ధి చెందుతాయని ఈ నివేదిక చెప్పింది.అభివృద్ధి పథంలో ఉన్న దేశాలలో గణనీయంగా చోటు చేసుకుంటున్న మార్పులని అక్కడి ప్రజలు స్వీకరిస్తున్న విధానం, , ఆ దేశాల్లో నివసించడం వలన ఉండే లాభాలు, ఎదురవుతున్న సవాళ్ళను అర్థం చేసుకునేందుకు బీబీసీ ఐదు దేశాల పౌరులతో మాట్లాడింది.పర్చేసింగ్ పవర్ పారిటీ (పిపిపి) అనే అంతర్జాతీయ సంస్థ అంచనా వేసిన స్థూల జాతీయ ఉత్పత్తి ప్రకారం, చైనా ఇప్పటికే ప్రపంచంలోనే అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా పరిణమించింది. ఇది ఇప్పటికే ఆర్థికంగా ఎదిగినప్పటికీ, ఈ ఎదుగుదల కేవలం శిఖరానికి ఒక అంచులాంటిదేనని, భవిష్యత్లో ఇది మరింత అభివృద్ధి చెందుతుందని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు.చైనాలో నివసిస్తున్న వారి కళ్ళ ముందే అతి పెద్ద ఆర్థిక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. "గత కొన్నేళ్లుగా నేను నివసిస్తున్న షిజో ఇండస్ట్రియల్ పార్క్ షాపింగ్ మాల్స్, పార్కులు , రెస్టారంట్లు , ట్రాఫిక్ తో నిండిపోయింది. ఇక్కడికి నేను 15 ఏళ్ల క్రితం వచ్చినప్పుడు ఇక్కడ అంతా వ్యవసాయ భూమి ఉండేది ", అని వన్ మినిట్ చైనీస్ బుక్స్ అనే పుస్తకం రాసిన రోవాన్ కోల్ చెప్పారు. "ఇది చైనా లో ప్రతి రోజు జరుగుతున్న కథే. దేశం అంతా శరవేగంగా మారిపోతోంది".ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశాలలో రెండవ స్థానంలో ఉన్న భారత దేశం మరో మూడు దశాబ్దాల్లో ఏటా సగటున 5 శాతం స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) పెరుగుదలతో గణనీయంగా ఆర్థిక అభివృద్ధి సాధించనుందని నివేదిక పేర్కొంది.2050 కల్లా భారతదేశం, అమెరికాను అధిగమించి ప్రపంచ స్థూల జాతీయ ఉత్పత్తిలో 15 శాతం వాటాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో రెండవ స్థానంలో నిలుస్తుందని అంచనా వేసింది. ఈ అభివృద్ధి ఫలాలు ఇప్పటికే ప్రజలకు చేరడం ప్రారంభమైంది."20వ శతాబ్దం చివర నుంచి 21వ శతాబ్దం ఆరంభం వరకు నా కళ్ళ ముందు దేశ స్వరూపం మారిపోవడం చూస్తున్నాను" అని టాక్ ట్రావెల్ యాప్ నిర్వాహకుడు సౌరభ్ జిందాల్ అన్నారు.ఆర్థిక రంగంలో చోటు చేసుకున్న మార్పులు ప్రజల జీవన విధానంలో, నగర జీవితంలో, దేశ పౌరుల నడవడిక, అలవాట్లలో అనేక మార్పులు తెచ్చాయని ఆయన వివరించారు. విమాన ప్రయాణాలు చాలా మందికి అందుబాటులోకి రావడమే కాకుండా, చాలామంది ఖరీదైన, విలాసవంతమైన భవనాలలో నివసిస్తున్నారని అన్నారు.అలాగే పలు రాయితీల ద్వారా వినియోగదారులపై ద్రవ్యోల్బణం భారాన్ని తగ్గించింది మోదీ సర్కార్. ఒకవైపు రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ఉన్నప్పటికీ.. ప్రధాని మోదీ ఏకాభిప్రాయం.. భారతదేశ ఖ్యాతిని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడటంలో దోహదపడింది. ధరల నియంత్రణను అదుపులో ఉంచడం, దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంలో ప్రభుత్వం అద్భుత విజయం సాధించిందనే చెప్పాలి.

# తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు

## - నేడు ఆయన వర్ధంతి



బూర్గుల రామకృష్ణారావు బహుభాషావేత్త, స్వాతంత్ర్యోద్యమ నాయకుడు, రచయిత, న్యాయవాది. హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికైన తొలి ముఖ్యమంత్రి. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా కూడా పనిచేసాడు. రామకృష్ణరావు 1899 మార్చి 13 న నరసింగరావు, రంగనాయకమ్మ దంపతులకు మహబూబ్ నగర్ జిల్లా, తలకొండ పల్లి మండలం కల్వకుర్తి దగ్గరలోని పడకల్ గ్రామంలో జన్మించాడు. వీరి స్వగ్రామం బూర్గుల, ఇంటి పేరు పుల్లం రాజు వారు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే వారి ఇంటిపేరుగా మారింది. ధర్మపంత్ స్కూలు (హైదరాబాద్) లో ప్రాథమిక విద్యను అభ్యసించాడు. 1915లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యాడు. పూణె లోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివాడు. బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (లా డిగ్రీ) పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివినరసింహారావు జూనియర్ లాయర్‌గా పనిచేశాడు. బూర్గుల1924లో పెళ్ళి చేసుకున్నాడు. 1923లో హైదరాబాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరాడు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొనడం జరిగింది. ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం, భూదానోద్యమం మొదలైన వాటిలో పాల్గొన్నాడు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసాడు. శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంకు అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసాడు. హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకుల్లో బూర్గుల ప్రముఖుడు. పార్టీ తరపున ఆయన అనేక కార్యక్రమాలకు నేతృత్వం వహించాడు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభకు బూర్గుల అధ్యక్షత వహించాడు. శాసనోల్లంఘన ఉద్యమంలోను, క్విట్ ఇండియా ఉద్యమంలోను పాల్గొని కారాగారవాసం అనుభవించాడు. 1948లో పోలీసు చర్య తరువాత హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు అయి, వెల్లోడి ముఖ్యమంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యాడు. రెవెన్యూ మంత్రిగా వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించాడు.1948 జనవరిలో ప్రభుత్వ ఏజెంట్ జనరల్‌గా హైదరాబాద్ వచ్చిన కె.యం. మున్షీని నిజాం ఆజ్ఞలకు విరుద్ధంగా అందరికన్నా ముందే సందర్శించి పాలకుల ఆగ్రహానికి గురయ్యారు. ఆ సంవత్సరంలోనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకుడై ప్రజా ఉద్యమానికి సారథ్యం వహించాడు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి కృషి సల్పిన తీరు విశేషమైనది. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో వీరు చేపట్టిన సేవ ప్రత్యేకమైనది. ఖాదీ బోర్డు విచారణ సంఘం, మధ్యప్రదేశ్ విషయ పరిశీలన సంఘం, ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక సమాజం అధ్యక్షులుగా ఉన్నాడు. చరిత్ర, శాస్త్ర విజ్ఞానాల తెలుగు ఉర్దూ అకాడమీ, భారతీయ విద్యాభవన్, ప్రశాంతి విద్వత్ పరిషత్ అధ్యక్షులుగా గొప్ప సాంస్కృతిక సేవలందించాడు. క్లాసికల్ లాంగ్వేజి కమిషన్ సభ్యులుగా, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, సంస్కృత పరిషత్‌ల ఉపాధ్యక్షులుగా భాషా సేవలు అందించాడు.1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగిపుడు, మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికయ్యాడు. ఆ ఏర్పడిన ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యాడు. పూర్తి మెజారిటీ లేకున్ననూ, మంత్రివర్గంలో సంపూర్ణ సహకారం లేకున్ననూ, పరిపాలన దక్షుడైన ముఖ్యమంత్రిగా పేరుగాంచాడు.1956లో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి, కోస్తా, రాయలసీమ లతో కలిపి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయినపుడు, కొత్త రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు. బూర్గుల, కేరళ రాష్ట్రానికి గవర్నరుగా వెళ్ళాడు. 1960 వరకు కేరళ గవర్నరుగా పనిచేసి, తరువాత 1962 వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా పనిచేసాడు.1953లో ఆంధ్ర విశ్వవిద్యాలయం అయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ గౌరవపట్టాను ప్రదానం చేసింది.1956లో ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ లాస్ అనే పట్టాను ఇచ్చింది.బూర్గుల 1967, సెప్టెంబర్ 14 న గుండెపోటుతో మరణించాడు.

# చిత్తూరు టీమ్ సైలెంట్ అయిపోయారా..!

**తిరుపతి-సూర్య వాస్తవం**



ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ నేతలు అప్పట్లో నోటికి పని చెప్తూ ప్రత్యర్థులపై తెగ చెలరేగిపోయారు. ఒకరు సీరియస్ గా విమర్శలు గుప్పిస్తే .. మరొకరు వెటకారం జోడించి విపక్ష నేతలపై ఆరోపణలు చేసేవారు. ప్రతి సారి పరిధి దాటి ప్రత్యర్థులపై విమర్శలు చేస్తూ.. సామాన్యులు సైతం ఇదేం గోల అనేకునే విదంగా వ్యవహారించారు. ఆ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు అన్నివిధాలా స్థిరపడ్డారు. అయితే గత మూడు నెలలుగా ఎవరూరూ నోరు మెదపడం లేదు. అప్పుడంత హడావుడి చేసిన బ్యాచ్ ఇప్పుడు ఎందుకంత సైలెంట్ అయ్యింది ? ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2019 ఎన్నికల్లో టీడీపీకి ఒకేఒక్క సీటు దక్కింది. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మాత్రమే కుప్పంలో తన విజయపరంపర కొనసాగించారు. ఆ ఎఫెక్ట్‌తో జిల్లా వైసీపీ నేతలు ఆడింది ఆట పాడింది అన్నట్లు అధికారం చెలాయించారు. కుప్పంలో కూడా చంద్రబాబును ఓడిస్తామని ప్రగల్భాలు పలికారు. సీన్ కట్ చేసే జిల్లాలో పెద్దిరెడ్డి బ్రదర్ ఇద్దరే కనాకష్టంగా గెలిచారు. అయిదేళ్లలో అయిన దానికి కాని దానికి కయ్యానికి కాలుదువ్విన నేతలందరూ ఓటమి తర్వాత సైలెంట్ అయిపోయారు. అప్పట్లో వైసీపీ నేతల వెంట నడిచిన కేడర్ అంతా ఆ పరిస్థితిని జీర్ణించుకోలేక పోతుంది. అధికారం ఉన్నన్నాళ్లు ఎంజాయ్ చేసి.. ఇప్పుడు తమను గాలికి వదిలేసారని వైసీపీ శ్రేణులు నాయకులపై మండిపడుతున్నాయి. పాత కేసులు తిరగదోడుతుండటంతో పార్టీ వారు ఇబ్బందులు పడుతున్నా.. మాజీలంతా తమకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తుండటంతో కేడర్ ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. దాంతో సోషల్ మీడియాలో తమ నేతల్నే వారు టార్గెట్ చేస్తుండటం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.ఓవైపు విజయవాడ వరదలు, అక్కడ జరుగుతున్న సహాయక చర్యలపై వైసీపీ అధ్యక్షుడు జగన్ విమర్శల మీద విమర్శలు గుప్పిస్తున్నారు. బెజవాడకు రెండు సార్లు వచ్చి వెళ్లిన ఆయన ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశారు. తర్వాత బెంగళూరు నుంచి సోషల్ మీడియాలో పెద్దపెద్ద పోస్టులు పెడుతూ విమర్శలు కొనసాగిస్తూనే ఉన్నారు.జిల్లాలోని జగన్ పరివారం మాత్రం అసలు దేనిపై నోరు మెదపడం లేదు .. అధ్యక్షుడు చూసుకుంటారు. మాకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. వరదలు గత 60 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ముంచెత్తడంతో విజయవాడలోని కొన్ని ప్రాంతాలు నీట మునిగాయి. సమగ్ర సమాచారం లేకుండా అక్కడకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి బుడమేరు వరదపై అవగాహన లేకుండా మాట్లాడి అభాసుపాలయ్యారు.వరద ప్రాంతాలకు అలా వచ్చి ఇలా వెళ్లిపోయిన మాజీ ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో అధినేత చూసి రమ్మంటే కాల్చి వచ్చిన నేతలందరూ ఇప్పుడు వాటిపై స్పందించడమే మానేసారు. చంద్రబాబుపై ఎదురుదాడిలో ముందుండే జిల్లాకు చెందిన మాజీ మంత్రులు నారాయణస్వామి ,పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బియ్యం మధుసూదన్ రెడ్డిలు అసలు రాష్ట్రంలో వరదలు వచ్చిన సంగతే తెలియనట్లు వ్యవహరిస్తున్నారు.మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం అయినప్పటి నుంచి వైసీపీ లీడర్స్ ఎవరూ పొలిటికల్ స్క్రీన్‌పై కనిపించడంలేదు. ఆఖరికి జిల్లా పార్టీకి పెద్దదిక్కుగా పెత్తనం చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి సైతం మౌనవ్రతం పాటిస్తున్నారు. పెద్దిరెడ్డిపై అవినీతి ఆరోపణల తీవ్రత రోజురోజుకి తీవ్రమవుతుందని అయినా ఆయన స్పందించడం లేదు. మొన్నెప్పుడో ఆగస్టు 15న బయట కనిపించిన ఆయన తనపై వస్తున్న ఆరోపణలు అన్ని అసత్యాలన్నీ అబద్దాలని.. పరువు నష్టం దావా వేస్తానని రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని విమర్శించారు.వరదలపై స్పందించాల్సిన ఆ జిల్లా నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ వారు ఎక్కడున్నారో ఎవరికీ తెలియడం లేదు. వరద ప్రాంతాలకు వెళ్లకుండా .. ఎప్పటిలానే ఫైర్ అయ్యారు మాజీ మంత్రి రోజా.. చంద్రబాబు, పవన్, లోకేశ్‌లపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. అయితే వారిపై రోజా చేసిన వ్యాఖ్యలు పార్టీకి మైనస్‌గా మారాయని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయిపవన్‌కళ్యాణ్ ఏమయ్యారని ప్రశ్నిస్తూ.. లోకేష్ హైదరాబాదులో కాలక్షేపం చేస్తున్నారని రోజా వ్యాఖ్యానించారు. అయితే రోజా విడుదల చేసిన వీడియోకు వరదల్లో తిరుగుతున్న చంద్రబాబు, లోకేష్ వీడియోలను, సమీక్షల్లో పాల్గొంటున్న పవన్ కళ్యాణ్ వీడియోలను టాగ్ చేసి కూటమి కేడర్ వైరల్ చేస్తోంది. వైసీపీ వాళ్ళకి ఓటమి తర్వాత కళ్ళు కూడా కనిపించకుండా పోయాయని టీడీపీ, జనసేన శ్రేణులు సెటైర్లు విసురుతుండటంతో.. కౌంటర్ ఇవ్వలేక వైసీపీ సోషల్ మీడియా వింగ్ సతమతమవుతుందంట.శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అయితే అప్పట్లో చంద్రబాబు, లోకేష్ తో పాటు పవన్ కళ్యాణ్ పై వ్యంగ్యాస్త్రాలు విసిరేవారు ? చిత్రవిచిత్రమై పదజాలాన్ని వాడే వారు .. .అయితే ప్రస్తుతం అయన నియోజక వర్గంలో కేవలం వైఎస్ జయంతి, వర్ధంతి రోజు మాత్రమే కనిపించారు.

ఎన్నికల ముందు ఆయన కోసం వాలంటీర్లు రాజీనామాలు సైతం చేసి పనిచేసారు. కనీసం ఇప్పుడు వారి గురించి కూడా ఆయన మాట్లాడటం లేదు.అధినేత జగన్‌కి నమ్మిన బంటునని చెప్పుకునే మధుసూదన్ రెడ్డి పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. నియోజకవర్గంలో 18 వేల ఎకరాలు పైగా కబ్జాకు గురయ్యాయని బీజేపీ రాష్ట నాయకుడు కోలా అనంద్ ఇప్పుడు మరికొత్త అంశాన్ని తెరమీదకు తీసుకువచ్చారు. దానికి తోడు రాజీవ్ నగర్ ఇళ్ల స్థలాలపై ఇప్పుడు విచారణ ప్రారంభం అయింది. టీడీపీ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు. అప్పట్లో గుడిలోను బడిలోను వీధుల్లోను హడావుడి చేసిన బియ్యం మాత్రం ప్రస్తుతం నోరు విప్పడం లేదు .. మొత్తానికి ఉమ్మడి జిల్లాలో వైసీపీ నేతలు కేసుల భయమో? లేకపోతే ఎందుకొచ్చిన తలనొప్పిలే అనుకుంటారో? కాని .. అలా కానిచ్చేస్తున్నారు.



## జగన్‌తో సెల్ఫీ దిగిన మహిళా కానిస్టేబుల్‌కు మెమో!

### - ఆ కానిస్టేబుల్ అనంతపురం జిల్లా వాసే

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** గుంటూరు జైలులో మాజీ ఎంపీ నందిగామ సురేష్ ను పరామర్శించి వచ్చిన వైఎస్ జగన్ జైలు బయట ప్రెస్ మీట్‌లో జగన్‌తో మహిళా కానిస్టేబుల్ సెల్ఫీ ఫొటో వైరల్ కావడంతో ఉన్నతాధికారులు స్పందించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో సెల్ఫీ దిగిన మహిళా కానిస్టేబుల్‌కు మెమో ఇవ్వనున్నట్టు జైలర్ రవిబాబు తెలిపారు. ఆమె ఇచ్చే వివరణ ఆధారంగా తదుపరి చర్యలుంటాయని పేర్కొన్నారు. జగన్‌ను కలిసి సెల్ఫీ దిగిన మహిళా కానిస్టేబుల్ అనంతపురానికి చెందిన అయేషాబాను. ఆమె తన కుమార్తెతో కలిసి వచ్చి జగన్‌తో సెల్ఫీ దిగారు. ఈ ఫొటో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అయింది. విధుల్లో ఉన్న సంగతి మర్చిపోయి ఇలా సెల్ఫీలు దిగడం ఏంటన్న విమర్శలు వెల్లువెత్తాయి.

## 7వ వార్డులో అన్నదానం



**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం:** హిందూపురం మున్సిపల్ పరిధిలో శుక్రవారం నాడు వినాయక నిమజ్జనం సందర్భంగా 7వ వార్డు. ముక్కడీపేట టిడిపి యువ నాయకులు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీ డి పీ సీనియర్ నాయ కులు. జే ఈ వెంకటస్వామి , అనిల్ కుమార్, అమర్నాథ్, అల్లబకష్, జంషీర్, ఆంజద్, హేసీబ్ తదితర నాయకులు పాల్గొన్నారు. నిమజ్జనంలో పాల్గొన్న భక్తాదులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.

## మానవత్వం చాటిన గుమ్మనూరు

### - వరద బాధితులకు రూ.5 లక్షల విరాళం



**పామిడి - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం పామిడి పట్టణ టిడిపి కార్యాలయం నుండి శుక్రవారం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్. గుమ్మనూరు నారాయణ. కలసి రెండు లారీలకు నిత్యవసర సరుకులు తోపాటు బట్టలు మరియు పట్టణ ప్రజల సహకారంతో దాదాపు లక్ష రూపాయల వరకు సేకరించి వరద బాధితులకు అందించడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావడంతో మండల ప్రజలకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి కార్యకర్తలు ఆర్ఆర్ రమేష్.బొల్లు శ్రీనివాస్ రెడ్డి. ముసలి రెడ్డి. లక్ష్మీకాంతమ్మ. మరియు టిడిపి కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## భాజపా భావాలు నచ్చితే పార్టీలో చేరాలి



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** భాజపా భావాలు నచ్చితే పార్టీ లో చేరాలని బిజెపి జిల్లా సెక్రెటరీ అర్కటవేముల హరి నారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా స్థానిక విజయ్ కుమార్ హాల్ సర్కిల్ దగ్గర సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేవైఎం మాజీ సెక్రటరీ నరేష్, అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్, బీజేవైఎం జిల్లా సెక్రటరీ పృధ్వి నారాయణలతో, పట్టణ అధ్యక్షులు నరేంద్ర రాఘవేంద్ర, ఆయన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ పై అభిమానం ఉన్న వారందరూ కూడా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా సెక్రెటరీ అరకటవేముల హరినారాయణ పిలుపునిచ్చారు.

# తాగునీరు..అరటి పండ్ల పంపిణీ

**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం:**



హిందూపురం పట్టణంలో పశువుల వైద్యశాల గేటు దగ్గర మధ్యాహ్నం 2 గంటల కు గణేష నిమజ్జనోత్సవానికి విచ్చేసిన హిందూ సోదరులకు ముస్లిం సోదరులు హృదయ పూర్వక స్వాగతం పలికారు గణేష నిమజ్జనోత్సవానికి విచ్చేస్తున్న హిందూ సోదరులకు ముస్లిం సోదరుల తరుపున త్రాగునీరు అరటి పండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో ఉబెదుల్లా హుసేన్ అధ్యక్షత న జరిగింది.

ముఖ్య అతిథిగా వాస్తు ఆ చార్యులు బూడిద గడ్డపల్లి అశ్వర్థ నారాయణ స్వామి కార్యక్రమాన్ని ప్రారంభించారు వాస్తు ఆ చార్యులు బూడిద గడ్డపల్లి అశ్వర్థ నారాయణ స్వామి మాట్లాడుతూ ముస్లిం సోదరులు హిందూ సోదరుల పండుగలకు స్వాగతం పలకటం హిందూ సోదర సోదరీ మణులకు ముస్లిం సోదరులు త్రాగునీరు అరటిపండ్లు ఏర్పాటు చేసి సహకారాన్ని అందజేయడం హర్షించదగ్గ విషయమని ప్రశంసించారు. ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆశయం ప్రతి మసీదు దేవాలయం చర్చి గురుద్వార బౌద్ధ ఆరామాలను ఉచిత వైద్య శిబిరాలుగా అన్నార్థులకు లంగర్లుగా విద్యాలయాలుగా మారుద్దాంకుల మత వర్గ వర్ణాల అడ్డు గోడల్ని కూలుద్దాం మతోన్మాదాన్ని వివక్షా వైశమ్యా లను కూకటి వేళ్ళతో పెకలిద్దాం శాంతి సేవ సహనం సౌభ్రాతృత్వం మత సామరస్యం పరమత సహనం సోదరభావం అనే సుగుణాలు పరిమళాలు వెదజెల్లే విభిన్న పుష్పాల పూ తోటను సృష్టిద్దాం దేశభక్తి జాతీయసమైక్యత దేశ సుస్థిరత మానవత్వం సమానత్వం అనే ఆచరణాత్మక వసుధైక కుటుంబాన్ని ప్రపంచదేశాలకు తలదన్నే ఒక అఖండ భారతాన్ని నిర్మిద్దాం అనే ఆచరణాత్మక నినాదం తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు దాదాపు పదివేల అరటి పండ్లు త్రాగునీరు గణేశ నిమజ్జ నోత్సవానికి విచ్చేసిన హిందూ సోదరులకు గౌరవంగా మత సామరస్యం పరమత సహనం సోదర భావం వసుధైక కుటుంబం నిర్మిద్దాం అనే నినాదాలతో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉబెదుల్లా హుసేన్ .ఫ్రూట్ రెహమాన్. ఇదరీస్. ముతవల్లీ హాజీ సుబహాన్. జామియా సభ్యులు సిరాజ్. పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి. టైలర్ యూనియన్ రఫీక్. నౌషాద్ మానవ హక్కుల రఫీక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వ్యవసాయ శాఖ అధికారులు

# గ్రామాల బాట పట్టాలి: ఎమ్మెల్యే

**రాప్తాడు -సూర్య వాస్తవం:**



మూడు రోజులు పాటు ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయశాఖ అధికారులు అందరు గ్రామాలలో ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో రెండు జిల్లాల వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు, ఇతర ముఖ్య అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. జిల్లాలో పంటల పరిస్థితిపై ఆరా తీశారు.ఈ సంధర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఈ ఖరీఫ్ లో వర్షాలు సరిగా కురువక వేరుశనగ, కంది, ఆముదం వంటి పంటలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇలాంటి సమయంలో ప్రతి రైతుకు పంట నమోదు అన్నది చాలా ముఖ్యమని అన్నారు. పార్టీలకతీతంగా రైతులు సాగుచేసిన ప్రతి పంటకు ఈ-క్రాప్ నమోదు చేయాలని స్పష్టంగా ఆదేశించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్ అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రస్తుతం 80 శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాలైన ఉలవలు,పెసలు, అలసందలు, జొన్నలు ప్రభుత్వం అందిస్తోంది. ఈ సమయంలో వీటిని రైతును తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం అందించే కార్యక్రమాల గురించి గ్రామాల్లో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి నుంచి 3రోజులు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలలో రైతుల పొలాలను సందర్శించాలన్నారు. సెలవులు ఉన్నా కూడా రైతాంగ సమస్యల పరిష్కారం కోసం విధులు నిర్వహించాలన్నారు. రైతులు కూడా వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించి తప్పకుండ ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రెండు జిల్లాల వ్యవసాయ శాఖ సంయుక్త సంచాల కులు, ఉప సంచాలకులు, అన్ని మండలాల వ్యవసాయశాఖ అధికారులు, నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం బ్యూరో -సూర్య వాస్తవం:** జిల్లాలో జాబ్ మేళాను షెడ్యూల్ ప్రకారం నిర్వహించేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు.శుక్రవారం నగరంలోని కోర్టు రోడ్డు లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయమును జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది వివరాలను, వారు చేసే పనులను, వారుచేసే కార్యక్రమాలను పరిశీలించారు. అప్రెంటిషిప్ యాక్ట్ ఇంప్లిమెంటేషన్ జరగాలని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ అధికారి, జిల్లా ఉపాధి కల్పన అధికారి సమన్వయంతో అప్రెంటిషిప్ యాక్ట్ ద్వారా ప్రైవేట్ కంపెనీల వారితో సంప్రదించి యువతకి అవకాశం కల్పించే విధంగా జాబ్ మేళాలను ఏర్పాటుచేసి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. సంకల్ప పథకం కింద వచ్చే నిధులను సరైన పద్ధతిలో వినియో గించుటకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జాబ్ మేళాను షెడ్యూల్ ప్రకారం నిర్వహించే విధంగా చూడాలన్నారు. పదో తరగతి తర్వాత ఇలాంటి కోర్సులు చేయాలని పి పి టి ని తయారు చేయాలని యంగ్ ప్రొసెసర్ ను ఆదేశించారు. ప్రతి స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్,ఎస్టీ, ఎస్సీ, బిసి, హాస్టల్స్ నందు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఉపాధి శిక్షణ కార్యక్రమాలు, జాబ్ మేళాలు, విద్యార్థులలో కోర్సులపై అవగాహన కల్పించే విధంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి,ఎన్ ఎ సి అసిస్టెంట్ డైరెక్టర్ వారు సమన్వయం చేసుకొని జిల్లాలో విద్యార్థినీ విద్యార్థులకు, యువతకు ఉపాధి మరియు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చూడాలని, రాష్ట్రంలో అనంతపురం జిల్లా నందు ఎక్కువ అవకాశం కల్పించే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి,ఎన్ ఎ సి అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి రాజ్ కుమార్, అనంతపురం రూరల్ తహసీల్దార్ హరిబాబు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మైదుకూరు - సూర్యే వాస్తవం:**
కడప జిల్లా వ్యాప్తంగా 15 రోజుల పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు నిర్మూలన పక్షోత్సవాలు భాగంగా 5వ రోజు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు వెంకట రాముడు వి ఆర్ జూనియర్ కాలేజీ నందు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఘన మద్దిలేటి కాలేజీ యువతి యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత ఎక్కువగా సరదాల కోసం మత్తు పదార్థా మత్తు పదార్థాలైన సిగరెటు ఆల్కహాల్ గంజాయి వంటి వాటికి అలవాటు పడి తాము సాధించాల్సిన జీవిత లక్ష్యాలను కోల్పోతారని, మత్తు పదార్థాలు పదార్థాలు తీసుకున్న సమయం నందు విచక్షణను కోల్పోయి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడి చివరకు కటకటాల పాలై జైలు జీవితం అనుభవించాల్సి వస్తుందని, జీవితంలో ఎప్పుడైనా ప్రభుత్వ ఉద్యోగాల కు అర్హత సాధించలేరని కావున ఎవరు మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ జీవితాన్ని బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు.మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన సామాజిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిస అయినవారు అరోగ్య, ఆర్థిక సమస్యలతో పాటు సమాజంలో గుర్తింపును గౌరవాన్ని కోల్పోతారని అన్నరు.జన విజ్ఞాన వేదిక జిల్లా సాంస్కృతిక కన్వీనర్ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం వలన జరిగే అనర్థాలను పాట రూపంలో పాడి వివరించడం జరిగింది. అనంతరం కాలేజీ యువతి యువకుల చేత మత్తు రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ సేవా సమితి అధ్యక్షులు వాగ్దాదం శివశంకర్, వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమ ట్రస్ట్ నిర్వాహకులు వేములూరి మాలకొండయ్య ఆచారి, శ్రీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ సాయి కిరణ్ రాజ్, సామాజిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సుబ్రహ్మణ్యం,ప్రసాద్, కళాశాల కరస్పాండెంట్ వెంకట్రాముడు ప్రిన్సిపాల్ తిరుమలయ్య, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.






## నీలూరు డ్రైనేజీ సమస్య పరిష్కారం చేసిన పామిడి ఇన్‌ఛార్జి

**పామిడి రూరల్– సూర్య వాస్తవం :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం. తనయుడు పామిడి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండలం సమన్వయకర్త ఆర్ఆర్ రమేష్ మన్నిటి రోజున పామిడి మండలం నీలూరు గ్రామంలో పర్యటించి పలు సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామంలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ రోజు ఆర్ ఆర్ రమేష్ నీలూరు గ్రామానికి జెసిబి పంపించి నీలూరు గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన డ్రైనేజీ కాలువలో ఉన్న పూడికను మొత్తం తీయించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి, రాము, రంజిత్, రాజ కుల్లాయప్ప, గంగవర్ధన్, గణేష్, అబ్దుల్, సురేంద్ర, ప్రసాద్. కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## మహావృక్ష రక్షకులు

**- డిస్కవర్ అనంతపురం గ్రీన్ ఆర్మీ**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం :** ప్రకృతిపై ఆయనకున్న ప్రేమ..... లక్షలు ఖర్చు అయిన వృక్షాలు బాగుండాలనుకునే అయన సంకల్పం ముందు చాలా చిన్న విషయం. అనంతపురం నగరంలో మరో మహా వృక్షాన్ని తరలించి జీవం పోస్తున్నారు డిస్కవర్ అనంతపురం గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనిల్. అనంతపురం నగరంలోని స్థానిక ఆర్డిటి ఆఫీస్ దగ్గర ఉన్న శ్రీ సత్య సాయి ఇన్సిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ క్యాంపస్ లో దాదాపు 5 దశాబ్దాల క్రితం శ్రీ సత్య సాయి బాబా నాటిన రావి మహావృక్షాన్ని అక్కడే క్యాంపస్ లో మరో చోటికి తరలించి జీవం పోశారు గ్రీన్ ఆర్మీ సభ్యులు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనంతపురం అనిల్ కుమార్ మాట్లాడుతూ..... శ్రీ సత్య సాయి ట్రస్ట్ వారు ఈ మహావృక్షాన్ని బ్రతికించాలన్న ఓ సంకల్పంతో గ్రీన్ ఆర్మీని సంప్రదించడం అందుకు డాక్టర్ గీతా బాల డైరెక్టర్, సత్యసాయి ఇన్సిట్యూట్ విద్యార్థులతో కలిసి ఈ మహా వృక్షాన్ని మరోచోట నాటే విధంగా నిర్ణయించి శుక్రవారం నాడు సుమారు ఐదు గంటలు జెసిబిలు క్రేన్లతో శ్రమించి ఈ మహా వృక్షాన్ని తరలించారు. ఈ క్రమంలో గ్రీన్ ఆర్మీ సభ్యులు శ్రీ సత్య సాయి ట్రస్ట్ రత్నాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలా ప్రతి ఒక్కరు మహావృక్షాలను బ్రతికించాలన్న సంకల్పం తో ముందుకు వెళితే హరిత అనంతపురం అవుతుందని అనిల్ కుమార్ తెలిపారు.

## జూదరులను అదుపులోకి తీసుకున్న సీఐ కౌలుట్లయ్య



**నార్పల -సూర్య వాస్తవం:** శింగనమల మండల పరిధిలోనినాయన పల్లి క్రాస్ లో పేకాట స్థావరం పై సిఐ కౌలుట్లయ్య తన సిబ్బందితో దాడి చేసి జూదరులను అదుపులోకి తీసుకొని రూ 9100 నగదు,ఐదు చర వాణి లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం నాయనపల్లి క్రాస్ లో పేకాట ఆడుతున్న సమాచారం రావడంతో సిఐ పేకాట స్థావరంపై తన సిబ్బందితో కలిసి దాడి చేసి 9.100 రూపాయలు నగదు 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఐదు మంది జూదరులను అరెస్ట్ చేశామన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శింగనమల, నార్పల, గార్లదిన్నె మండలాల పరిధిలోఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, గ్రామాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ కౌలుట్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటకుండానే లక్షలు మింగారు

**- వైసీపీ ప్రభుత్వం రైతాంగాన్ని నట్టేట ముంచింది: ఎమ్మెల్యే సునీత**



**రాప్తాడు -సూర్య వాస్తవం:** నీరు చెట్టు పథకం కింద గత వైకాపా ప్రభుత్వంలో చెట్లు నాటకుండానే వైసిపి నాయకులు లక్షల రూపాయలు మింగేశారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రాప్తాడు మండల పరిధిలోని హంపాపురం, గొందిరెడ్డిపల్లి, రామినేపల్లి పంచాయతీల పరిధిలో ఫారం పాండ్స్ పనుల కోసం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి జెసిబి తో ఫారం పాండ్స్ పనులను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకం కింద రైతులకు సుమారు రూ.3 కోట్లు విలువ చేసే మిషన్ ఫారం పాండ్స్, చిన్న నీటి కుంటలు, చెక్ డ్యామ్ లు ఏర్పాటు కోసం హంపాపురంనకు రూ.1కోటి, గొంగిరెడ్డిపల్లికి రూ.1కోటి 20 లక్షలు రామినేపల్లికి రూ.60 లక్షలతో నిధులు మంజూరు అయినాయి అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ గ్రామాలు అభివృద్ధి వైపు చూస్తున్నా యన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టకపోగా నీరు చెట్టు పథకం కింద మొక్కలు నాటకుండానే లక్షల రూపాయలు బిల్లులు చేసుకున్నారని విమర్శలు చేశారు. వీటిపై అప్పట్లోనే తాము ఫిర్యాదులు చేశామని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చే విధంగా ఫారం పాండ్స్ మంజూరు చేసిందని రైతులు తమ భూముల్లో వీటి నిర్మాణాలు చేపట్టాలన్నారు. స్థలం వృథా అవుతుందని ఇలాంటి నిర్మాణాలకు ముందుకు రాకపోతే భూగర్భ జలాల విషయంలో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని కచ్చితంగా రైతులు వీటిని ఉపయోగించుకోవాలి అని సూచించారు. త్వరలో మరిన్ని గ్రామాలకు నిధులు విడుదలవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి వాటర్ షెడ్ అడిషనల్ పిడి సుధాకర్ రెడ్డి ఏపీడి అనురాధ వాటర్ షెడ్ ఎపిడి సంధ్యారాణి ఎంపీడీవో సాల్మన్ రాజ్,ఉపాధి ఏపీఓ సావిత్రి కన్వీనర్ పంపు కొండప్ప కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు సర్పంచ్ లు మిడతల సీనయ్య తిరుపాలు ఎంపీటీసీలు జాఫర్ ఖాన్ రవికుమార్ వాటర్ షెడ్ చైర్మన్లు మల్లికార్జున పెద్దన్న యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం

**పామిడి -సూర్య వాస్తవం:** పామిడి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేసిన రాజశేఖర్ రెడ్డి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనకు వైఎస్ఆర్సీపీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి. ఎద్దులపల్లి రామకృష్ణారెడ్డి. బొల్లు వెంకటరామిరెడ్డి. రామచంద్ర రెడ్డి. ఈశ్వర్ రెడ్డి. వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పామిడి సూరి, మైనార్టీ నాయకులు, ఎర్ర గౌస్, తుల్లా, రజాక్, భాష, అన్వర్ కొత్తపల్లి శంకర్ రెడ్డి, సర్పంచులు ఫోరం అధ్యక్షుడు ములి నాగేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అనుపల్లి నారాయణస్వామి, కృష్ణారెడ్డి, మీసాలు రామచంద్ర, ఎమ్మార్పీఎస్ ఓబులేసు,, రామాంజి,వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఎంతో ఘనంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 14వ బెటాలియన్ నూతన కమాండెంట్‌ను కలిసిన పోలీస్ ఆఫీసర్ అసోసియేషన్



**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:**

అనంతపురంలోని 14వ బెటాలియన్ నూతన కమాండెంట్ కె ప్రభు కుమార్ ని పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు తలారి పెద్దయ్య సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, మాదన్న, మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరంకమాడెంట్ మాట్లాడుతూ.... ఆఫీసర్స్ , సిబ్బంది యొక్క వెల్ఫేర్ కు సంబంధించి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని సిబ్బంది సమస్యలు ఏమైనా ఉన్నా తమ దృష్టికి తీసుకొని వస్తే వాటిని పరిష్కార మార్గం చూపుతానని ఆయన తెలియజేశారు.

## రాప్తాడులో ఎస్.జి.ఎఫ్ సెలెక్షన్స్

**రాప్తాడు -సూర్య వాస్తవం:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 అండర్ 17 మండల స్థాయి క్రీడా పోటీలు రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈనెల 20 శుక్రవారం నిర్వహిస్తున్నామని ఎస్.జి.ఎఫ్ మండల కన్వీనర్ లు ఎన్.కేశవమూర్తి, బి.రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మండల స్థాయిలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, చెస్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, యోగ క్రీడా పోటీలకు ఎంపికలు నిర్వహిస్తున్నామన్నారు. రాప్తాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కె.జి.బి.వి, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలియజేశారు. 14 సం.లోపు విభాగంలో 1-1-2011 తర్వాత,17సం. విభాగంలో 1-1-2006 తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు.



## పదవీ విరమణ పొందిన మహిళా హోంగార్డుకు ఆర్థిక సాయం

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా తాడిపత్రిలో హోంగార్డుగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన డి.వెంకటసుబ్బమ్మకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ శుక్రవారంనాడు రూ.4,39,200/- చెక్కును అందజేశారు. జిల్లా హోంగార్డుల ఒక రోజు వేతనంలో ఈ మొత్తాన్ని ఇచ్చారు. పదవీ విరమణ పొందిన మహిళకు ఆర్థిక సాయం అందించేందుకు దోహదపడిన జిల్లా హోంగార్డులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, ఆర్ ఐ మధులు ఉన్నారు.

## అనంత ప్రజలు స్వచ్ఛ అనంతలో భాగస్వాములు కావాలి

**- ఎక్కడ మొక్కలు నాటాలన్నా ఉచితంగా పంపిణీ**

**- డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ పిలుపు**




**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని స్థానిక పురపాలక సంఘం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన స్వచ్ఛత హీ సేవ అవగాహన సదస్సులో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగు వివిధ కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని అనంతపురం మున్సిపల్ కార్పొేంషన్‌తో చేయి చేయి కలిపి నడవాలని డిస్కవర్ అనిల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మానికి శానిటరీ ఇన్స్పెక్టర్ శానిటేషన్ సెక్రటరీలు అడిషనల్ కమిషనర్ ఎంహెచ్ఓ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ..... వెయ్యి మంది కార్మికులు ఉన్న ఈ ఊర్లో నాలుగు లక్షల మంది ప్రజలు అశుభ్ర పరుస్తున్నారని ఇలా అయితే స్వచ్ఛత ఎలా సాధ్యమని అందుకే ప్రజలు స్వచ్ఛతలో భాగస్వాములై తమ తమ ప్రాంతాలలో తమ తమ వీధుల్లో దగ్గర స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలని తద్వారా అనంతపురం నగరాన్ని స్వచ్ఛభారత్ ర్యాంకింగ్లో ఒక మర్యాదపూర్వ స్థానం కల్పించాలని కోరారు. అందుకు తమ వంతు సహకారంగా ఎక్కడ మొక్కలు నాటాలన్న తాను ఉచితంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని అలాగే పురపాలక సంస్థ చేస్తున్న మంచి పనులను సామాజిక మధ్యల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్తామని కలిసి పని చేద్దామని డిస్కవర్ అనిల్ కుమార్ తెలిపారు.

## క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తాం

**- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ**



**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:** రాజకీయాల్లో గెలువు ఓటములు సహజమని, అందరం ఐక్యతతో పని చేస్తూ క్షేత్ర స్థాయి నుండి పార్టీని బలోపేతం చేద్దామని వైయస్సార్ సీపీ శ్రేణులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అందరూ కలిసికట్టుగా పని చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో పార్టీ ఓటమిపై సమీక్షించుకుంటామని, క్షేత్రస్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలియజేశారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ
### - రికార్డులు పరిశీలన
### - జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్

**దువ్వూరు–సూర్య వాస్తవం :** పరిశుభ్రంగా ఉంచుకోవాలని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లెసన్ నాయక్ ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి తెలియజేశారు. శుక్రవారం దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్ . స్థానిక ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ సురేషబాబు, డాక్టర్ వికసిత, డాక్టర్ రోషిణి ల ఆధ్వర్యంలో ల్యాబ్ లో జరుగుతున్నా రక్త పరక్షలు నిర్వహించడం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది .ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి, హాస్పిటల్‌లోని రికార్డులను పరిశీలించి ఫ్రైడే డ్రై డే గురుంచి కిటక జనిత వ్యాదులు, మలేరియా, డెంగు, చికెన్ గున్యా, ఫైలేరియా, గురించి రివ్యూ నిర్వహించి తగిన సూచనలు, సలహాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఆరోగ్య విస్తరణ అధికారి నిత్యపూజయ్య, సిహెచ్‌ఓ విజయకుమారి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, సూపర్వైజర్ సువర్ణ .ల్యాబ్ టెక్నీషియన్, బయన్న తదితరులు పాల్గొన్నారు.

## టమోటా సాగులో కేవీకేలో శిక్షణ




**దువ్వూరు– సూర్య వాస్తవం :** టమోటా పంట సాగులో మెలుకువలపై కెవికెలో రైతులకు శిక్షణ గురించి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 5 రోజులశిక్షణా కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు శిక్షణలో టమోటా పంట యాజమాన్య పద్ధతులగురించి కార్యక్రమాన్ని నిర్వహించారు. కె.వికె. వనిపెంట అధిపతి డాక్టర్ ఎం. బాలకృష్ణ అధ్యక్షతన 'ఈ కార్యక్రమం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ టమోటాలు చేపట్ట వలసిన వివిధ అంశాల గురించి ముక్యంగా సమగ్ర ఎరువుల యాజమాన్యం, కలుపు నివరణ,నీటి యాజమాన్యం గురించి తెలిపారు, డాక్టర్ ఎస్. ఫిరోజ్ హుస్సేన్, శాస్త్రవేత్త, ఉద్యాన విభాగం, టమోట పంటలో ఆశించే చీడపీడలు మరియు వాటి నివారణా మార్గాల గురించి సవివరంగా తెలిసారు. ముఖ్యంగా వేరుకుళ్ళ తెగులు, ఆకు ఎండు తెగులు గురిచి వాటి నివారణ మార్గం గురించి తెలిపారు.డాక్టర్ బి.ఎస్. కాంతిశ్రీ శాస్త్రవేత్త, టమోట పంటకోత అస్త్రోత్రం. చేపట్టవలసిన జాగ్రత్తలు, రవాణా నిర్వహణ, మరియు విలువ ఆధారిత పదార్థాలు,తయారు విధానం గురించి తెలిపారు. టమోట ఆహారంలో చేర్చుకోవటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం రైతులు తమ సందేహాలను గురించి శాస్త్ర వేత్తలను అడిగి వివరణ తెలుసుకున్నారు. ఎఫ్ సి ఓ వనిపెంట చైర్మన్ బాల నరసింహారెడ్డి మరియు 50 మంచి రైతులు పాల్గొన్నారు.

## రైతు సేవా సమితి జిల్లా మహాసభలు 22కు మార్పు

### - ఏవీ రమణ



**మైదుకూరు –సూర్య వాస్తవం:** కడప జిల్లా రైతు సేవా సమితి జిల్లా మహాసభలను అనివార్య కారణాలవల్ల ఈనెల 22 తేదీకి మార్పు చేసినట్లు సమితి జిల్లా అధ్యక్షులు ఏవి.రమణ అన్నారు. ఈనెల 14 అనగా రేపటి దినం మైదుకూరులో జరగవలసిన రైతు సేవా సమితి మొదటి జిల్లా మహాసభలు కొన్ని అనివార్య కారణాలవల్ల మార్పు చేసినందున రైతులు రైతు ,శ్రేయోభిలాషులు గమనించగలరని తదుపరి ఈనెల 22వ తేదీన ఆదివారం రోజు మైదుకూరు పట్టణంలోని మేధ డిఫెన్స్ అకాడమీ ఆవరణలో జరుగుతున్నందున రైతు, శ్రేయోభిలాషులందరు కూడా పాల్గొని మహాసభలను జయప్రదం చేయగలరని ఈరోజు మైదుకూరు పట్టణంలో రమణ రైతు సేవ సమితి నియోజకవర్గ కార్యదర్శి సహదేవుడు, పట్టణ అధ్యక్షుడు రామ్మోహన్ ల తో కలసి తెలియజేశారు.

# సాహితీతపస్వి డాక్టర్ గానుగపెంట హనుమంతరావు

- జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిని సత్కరిస్తున్న విద్వాన్, డాక్టర్ గానుగపెంట హనుమంతరావు



**మైదుకూరు –సూర్య వాస్తవం:**
ఆయన నిత్యశ్రామికుడు. సాహిత్య, సామాజిక, పరిశోధన, విద్యారంగాలపై నిరంతర సాధన ఆయనలోని ప్రత్యేకత. ఎదుటి వ్యక్తులలోని గొప్పతనాన్ని ఇట్టే గ్రహించే సూక్ష్మగ్రాహి. సభల నిర్వహణ ఆయన సొంతం. తెలుగుదనానికి ప్రతీక ఆయన వేష, భాషలు. దయ, జాలి, ప్రేమ, ఆయన నైజం. ఇవన్నీ కలబోసి చూస్తే, భారత రాష్ట్రపతితో రెండు మార్లు, ఒక్కమారు లైఫ్ టైం అచీవ్మెంట్,అవార్డు, గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని స్వీకరించిన విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు. కీర్తిశేషులు నారాయణప్ప, సుబ్బమ్మ పుణ్య దంపతులకు కడప జిల్లా పోరుమామిళ్ల మండలం, కృష్ణంపల్లెలో చల్ల గిరిగెల రామచంద్రస్వామి అనుగ్రహంతో, 1947 సెప్టెంబర్ 16న జన్మించారు. గానుగ పెంటలో వీరి పూర్వీకులు నివసించినందున ఆ ఇంటి పేరుతో ప్రసిద్ధులయ్యారు. ఆయన జీవిత ప్రస్థానం ఇతరులకు స్ఫూర్తిదాయకం. అధ్యాపకునిగా హనుమంతరావు ఎక్కడ పని చేసినా, తెలుగు భాషకు, ఆ శాఖకు ఎంతో గౌరవ ప్రతిష్టలు కలిగించారు. ఆయన నోట పద్యం, పాఠ్యబోధన విన్న విద్యార్థులు కలకాలం గుర్తుం చుకుంటారు. కృష్ణం పల్లి కీర్తిని హస్తినలో పల్లె నుంచి ఢిల్లీకి ఎగురవేసిన ఆచార్యవర్యుడు హనుమంతరావు. ఈనెల 16వ తేదీ సోమవారానికి హనుమంతరావు 78 సంవత్సరంలోకి అడుగుపెడుతున్నాడు. ఈ సంద ర్భంగా బద్వేలులో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనములో, ఉభయతెలుగు రాష్ట్రాలకు చెందిన కవి పండిత ప్రముఖులతో సారస్వత సమారాధనను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కడప జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ముఖ్య అతిథిగామైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, బద్వేలు రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ తదితర అధికార ప్రముఖులు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా విద్వాన్, డాక్టర్ గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ, వ్యక్తి సమాజానికి ఏదో ఒకటి చేసినప్పుడే సార్థకత ఉంటుందని, దీన్ని నేటి యువత గుర్తించాలన్నారు. పట్టుదల, సేవాభావం, పరోపకారం వంటి గుణాలు ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. తనకు మళ్లీ జన్మంటూ ఉంటే, కవిగాబీ ఉపాధ్యాయునిగా జన్మనివ్వమని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈనెల 16వ తేదీ సోమవారం బద్వేలు పెన్షనర్స్ భవనంలో జరిగే సారస్వత సమారాధనకు ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# ప్రభుత్వ రంగ సంస్థల ఆప్తమిత్రుడు సీతారాం ఏచూరి

- ఏచూరి మృతిపై బీమా ఉద్యోగుల సంతాప సభ
- ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి




**కడప –సూర్య వాస్తవం:**
భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ ఉద్యమానికి అందించిన మద్దతు సహకారం అమూల్య మైనదని, ఆయన ప్రభుత్వ రంగ సంస్థల ఆప్త మిత్రుడని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి అన్నారు. స్థానిక యూనియన్ కార్యాలయం ఆవరణలో డివిజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. ఒక విద్యార్థి నాయకుడిగా, కార్మిక వర్గ శ్రేయోభిలాషిగా, ఏ సమస్య పైన అయినా ఇతరులను ఒప్పించగలిగిన సామర్థ్యం ఉన్నవాడిగా ఆయన ప్రతిభ అనితర సాధ్యమని అన్నారు. విదేశీ వ్యవహారాలలో ఆయన దిట్ట అని అన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ ఎంపీగా ఆయన పనితీరు కారణంగా ఉత్తమ పార్లమెం టేరియన్‌గా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. ఎల్ఐసి, జిఐసి సంస్థలు ప్రభుత్వ రంగంలోనే ఉండాలని ఆయన గట్టి పట్టుదలగా ఉండేదని, తన సహకారం భీమా ఉద్యోగ సంఘాలకు ఎప్పుడూ ఉండేదని అన్నారు. దేశంలోనే కాక, ప్రపంచవ్యాప్తంగా మన్ననలు పొందిన, భారత రాజకీయాల్లో అరుదైన పాత్ర పోషించిన, సెక్యులర్ రాజకీయాలకు, సంకీర్ణ రాజకీయాలకు అనితర సాధ్యమైన తోడ్పాటును అందించిన నేత ఆయన అని అన్నారు. కార్మిక ోద్యమాలకు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు అహరహం శ్రమించిన ఏచూరి మరణం బాధాకరమని అన్నారు. కేవలం మన ఆర్థిక సమస్యల పరిష్కారానికే కాకుండా దేశ ప్రజల బాగోగుల కోసం కూడా ఉద్యోగ సంఘాలు పనిచేయడమే సీతారాం ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళి అని రఘునాథ్ రెడ్డి అన్నారు. ఈ సంతాప కార్యక్రమంలో యూనియన్ నాయకులు అక్బర్ బాషా, చంద్రపాల్, అమీనా పర్వీన్, వసుప్రద, కెసిఎస్ రాజు, అయ్యవారురెడ్డి, రఘు, అప్పయ్య, చిన్నయ్య, గౌస్,మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎండీసీ మాజీ ఎండీ అత్తమ్మ ఇంట్లో ముమ్మరంగా సోదాలు



**రైల్వే కోడూరు –సూర్య వాస్తవం:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఏపీఎండిసి మాజీ ఎండి వత్తలూరు వెంకటరెడ్డి అత్తమ్మ ఇంట్లో , రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న విషయం విచితమే. ఈ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి సమయం వరకు ఉన్న వెంకటరెడ్డి అత్తమ్మ ఇంట్లో క్షుణ్ణంగా పరిశీలన కార్యక్రమాన్ని చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ఇటీవల మంగంపేట మైనింగ్ వ్యవహారంలో అవినీతి లీలలు ప్రదర్శించిన వెంకట్ రెడ్డికి సంబంధించిన బంధువుల ఇండ్లలో సిపి సిఐడి అధికారులు తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పత్రాలను బ్యాంకు లాకర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సంబంధిత విషయాలు బయట వారికి ఎవరికీ తెలియకుండా అధికారులు పూర్తి వివరాలతో చియ్యవరం, ఓబులవారి పల్లె మండలం కొర్లకుంట ప్రాంతాలలో గురువారం రాత్రి అర్ధరాత్రి వరకు క్షుణ్ణంగా పరిశీలించారు.

## ఆంధ్ర ప్రగతి బ్యాంక్ సిబ్బంది రూ.86 లక్షలు సహాయం

**కడప –సూర్య వాస్తవం:** విజయవాడ వరద బాధితులకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది నుండి రూ.86 లక్షల సాయం విజయవాడలో ఇటీవల సంభవించిన వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది తమ మానవతా దృక్పథాన్ని చాటుతూ ముందు కొచ్చారు. బ్యాంకు అధికారులు, సిబ్బంది, అసోసియేషన్ నాయకులు, జనరల్ మేనేజర్లు అందరూ కలిసి తమ ఒక రోజు వేతనమైన రూ.86.00 లక్షలను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందించారు. బ్యాంకు చైర్మన్ సత్య ప్రకాష్ సింగ్ మరియు జనరల్ మేనేజర్ పడగెట్వార్ ఈ విరాళ చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సిఎం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, గ్రామీణ బ్యాంకు సిబ్బంది అందించిన ఈ సహాయాన్ని అభినందించి, వారి మానవతా దృక్పథాన్ని ప్రశంసించారు.



## విద్యార్థులకు విద్యే ప్రధాన ఆయుధం

### - రైల్వే కోడూరు ఎస్సై నవీన్



**రైల్వే కోడూరు –సూర్య వాస్తవం:** కళాశాలలో చదువుకొనే విద్యార్థిని విద్యార్థులకు విద్యే ఒక ఆయుధంగా వాడుకోవచ్చని రైల్వేకోడూరు ఎస్సై నవీన్ అన్నారు. శుక్రవారం ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో ప్రెషర్స్ డే కార్యక్రమాన్ని వశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రెషర్స్ డే కార్యక్రమాన్ని వైభవంగా ప్రిన్సిపాల్ నారాయణ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వర్మ మాట్లాడుతూ ప్రతి యేటా తమ కాలేజీ నందు ప్రెష ర్స్ డే నూతన విద్యార్థులకు స్వాగతం పలికే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో ఉన్నత మార్కులు సంపాదించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి షిరిడి సాయి ప్రిన్సిపాల్ చెంగల్ రాజు, ప్రభుత్వ ఉపాధ్యాయులు మస్తాన్, రైల్వే కోడూరు ఎస్సై నవీన్, విక్టరీ పాఠశాల అధినేత నరసింహారెడ్డి లు పాల్గొని విద్యార్థులకు బహుమతులను షీల్డ్స్ ను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన శ్రీను, అధ్యాపక సిబ్బంది శరత్, ప్రభాకర్, కోటి, శ్రీరాములు నాగమణి, రేవతి, మహేశ్వరి చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విశిష్ట అతిథులను ఘనంగా పూలమాలతోనూ, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## మదనపల్లె టూ టౌన్ ఎస్.ఐ గా రవి కుమార్



**మదనపల్లె క్రైమ్ –సూర్య వాస్తవం :**మదనపల్లె టూ టౌన్ ఎస్.ఐ.గా రవి కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల ప్రక్రియలో భాగంగా ఆయన రామసముద్రం నుండి మదనపల్లి టూ టౌన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్.ఐ రవికుమార్ మాట్లాడుతూ టూ టౌన్ పరిధిలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. గతంలో తాను మదనపల్లె తాలూకా ఎస్.ఐ.గా విధులు నిర్వహించానని, ఆ అనుభవం తనకు ప్రస్తుతం దోహదపడుతుందన్నారు. పట్టణ ప్రజలు, యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తద్వారా ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి సహకరించాలని కోరారు. నూతన ఎస్.ఐగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ కు పోలీస్ అధికారులు, పలువురు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# రూ.62.5 లక్షల విలువైన ఎర్రచందనం దుంగల స్వాధీనం



**తిరుపతి–సూర్యా వాస్తవం :** ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టడంలో భాగంగా ఆర్యస్ ఎయస్టియఫ్ యఫ్ఎసి తిరుపతి యస్పీ సీఓ యల్ .సుబ్బారాయుడు వారు రూపొందించిన ప్రత్యేక కార్యచరణ అమలులో భాగంగా ఆర్యస్ ఎయస్టియఫ్ యస్పీ సీఓ పీ .శ్రీనివాస్ వారి పరివేక్షణలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. వారి ద్వారా రాబడిన సమాచారం మేరకు కడప రిజర్వ్ ఇన్స్పెక్టర్ యమ్ . చిరంజీవులు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ పీ . నరేష్, వారి సిబ్బందిని గురువారం అనగా 13.09.2024వ తేదిన ఉదయం నుండి నంద్యాల జిల్లా చాబోలు మార్గం దగ్గర కర్నూల్ నుండి కడప వైపు వచ్చు పోవు వాహనాలను తనిఖీ చేస్తుండగా కర్నూల్ వైపు నుండి , ఒక మినీ లారీ వస్తూ వుండి పోలీసులు వాహనాలు తనిఖీ చేయడము గమనించి, అందులోని వ్యక్తులు వాహనము నుండి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే ఆర్యస్ఐ వారి సిబ్బంది వెంబడించి నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. అనుమానంతో మినీ లారిని పరిశీలించగా, అందులో ఒక ప్యాకెర్స్ మూవర్స్ చెందిన ఇంటి పరికరాలు బాక్సులు, సుమారు 54 చెక్కబడిన ఎర్ర చందన దుంగలు తరలిస్తున్నట్లు గుర్తించడము అయినది. దీనికి సంబంధించి తిరుపతి ఆర్యస్ఏ యస్టియఫ్ యస్పీ లో కేసు నమోధు చేసి, సబ్ ఇన్స్పెక్టర్ సీహెచ్. రఫీ కేసు దర్యాప్తు ప్రారంభించడం అయినది. సదరు కేసులో దర్యాప్తు లో భాగంగా పట్టుబడిన ముద్దాయిలను విచారించగా రాజస్థాన్ కు చెందిన వ్యక్తి, హైద్రాబాద్ కు చెందిన ఒకరు, ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరిని అరెస్ట్ చేయడమైనది. పట్టుబడిన వ్యక్తులు రాజస్థాన్, హైద్రాబాద్ ప్రకాశం జిల్లాకు, చెందిన వారుగా గుర్తించడం అయినది.

## ద్విచక్ర వాహనాలు ఢీ

### - తీవ్రంగా గాయపడిన పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం





**శాంతిపురం –సూర్య వాస్తవం:** శాంతిపురం మండల కేంద్రంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో మొరసనపల్లె పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తీవ్ర గాయాల పాలయ్యారు. శనివారం మధ్యాహ్నం శాంతిపురం పట్టణ కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. దీంతో స్థానికులు ఆయనను స్థానిక మెడికల్ కళాశాలకు తరలించగా అక్కడి వైద్యులు అత్యవసర మెరుగైన చికిత్స కొరకు బెంగుళూరు మణిపాల్ హాస్పిటల్ కు తీసుకెళ్లాలని సూచించారు. ఇదిలా ఉండగా సుబ్రహ్మణ్యం వైద్య చికిత్సకు సుమారు పది లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. దీంతో మండల పరిషత్ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు అందరూ అతనికి చేదోడు వాదోడుగా నిలిచేందుకు తమకు తోచినంత రుణ సహాయాన్ని అందించే ప్రయత్నం చేసి తమ మానవత్వం చాటుకున్నారు.

## నేడు రాళ్లబూదుగూరు ఉపకేంద్రం పరిధిలో విద్యుత్తు అంతరాయం

**శాంతిపురం –సూర్యవాస్తవం:** శాంతిపురం మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు 22 కెవి సబ్స్టేషన్‌లో నేడు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ మరమ్మత్తుల కోసం అంతరాయం ఉంటుందని శాంతిపురం రెస్కో ఎం.డి సోమశేఖర్, డి.ఈ హిమాయత్ సాగర్, ఏ.డి శివశంకర్‌లు తెలిపారు. వినియోగదారులు ఈ విద్యుత్ అంతరాయానికి సహకరించాలని వారు కోరారు.

## క్రైస్తవుల సహకారంతో పోలీసులకు అల్పాహార విందు



**హిందూపురం టౌన్ - సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణంలో వినాయక విగ్రహాల నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమానికి బందోబస్తు కు విచ్చేసిన దాదాపు 1000 మంది పోలీసు సిబ్బందికి అల్పాహారం విందు ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటుకున్న క్రైస్తవులు ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని సి అండ్ ఐ జి చర్చ్ ప్రాంగణంలో ఎస్ డి జి ఎస్ కళాశాల ( ఎంబీఏ) నాగేంద్ర కుమార్ లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ చర్చ్ కమిటీ సభ్యులు మనోజ్ మింటూ అబ్రహం శ్యాంబాబు తదితరుల ఆర్థిక సహకారంతో 1000 మంది పోలీసు సిబ్బందికి అల్పాహారం ఏర్పాటుచేసి తమ దాతృత్యాన్ని చాటుకున్నారు ఎంతో దృఢ సంకల్పంతో మంచి రుచికరమైన అల్పాహారం అందించడం హర్షించదగ్గ విషయమని పలువురు పోలీసులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కే ఎన్ విజయకుమార్ బన్నీ, స్టోర్ మూర్తి సైమన్ చింటూ తదితరులు పాల్గొన్నారు.



## దాతల సహకారంతో అన్నదానం

**హిందూపురం టౌన్ –సూర్య వాస్తవం:** హిందూపురం పట్టణంలో ప్రశాంతంగా ప్రారంభమైన వినాయక నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమం, వినాయక శోభాయాత్ర వీక్షించడానికి విచ్చేసిన వేలాది మంది భక్తాదులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు,ప్రతి ఏడాది వినాయక నిమజ్జనం కార్యక్రమంలో వినాయక సేవాసమితి మండపాల నిర్వాహకులతో పాటు దాతల సహకారంతో తాగునీరు, మజ్జిగ పానకం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు,అదేవిధంగా ఈ ఏడాది కూడా వినాయక నిమజ్జన శోభాయాత్రకు విచ్చేసిన వేలాదిమంది ప్రజలకు తాగునీరు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా వినాయక సేవా సమితి మండపాల నిర్వహణతో పాటు,సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో బి నవీన్ ని చల్ ఆధ్వర్యంలో సింధూరి హొటల్ ముందు బాగాన భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు,ఇదేవిధంగా బిఎస్ విద్యాసాగర్ కుటుంబ సభ్యులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ ,గోకుల్ బార్ యాజమాన్యం తదితర దాతల ద్వారా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు,

## ఎక్కడ పడితే అక్కడే ....!

### - కడప ప్రధాన రహదారులపైనే పార్కింగ్
### - ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్న వాహన చోదకులు
### - పోలీసులు చర్యలు శూన్యం



**కడప –సూర్య వాస్తవం:** కడప పట్టణంలో ప్రధాన రహ దారులన్నీ పార్కింగ్ అడ్డాలుగా మారాయి. ఎవరి పట్టింపు లేక వాహనా దారులు రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. అసలే ఇరుకుగా ఉన్న రోడ్లపై కార్లు,ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. నగరంలోని ఐటిఐ బాలాజీ నగర్ సమీపంలో ఉన్న ప్రభుత్వ రూరల్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఫోర్ వీలర్, టూ వీలర్ వెహికల్స్ రోడ్డు పైన అడ్డంగా నిలబెడుతున్నారు వాహన చోదకులు. దీనివల్ల స్థానికంగా వచ్చే పోయే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా స్కూల్ పిల్లలు ఆటోలు ఎక్కేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉన్నాయని వారి తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారు.దీనిపై పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది ఎవరు దీనిపైన చర్య తీసుకోవడం లేదనే బలమైన వాదనలు వినిపిస్తున్నాయి.



## కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తీరని లోటు

### - ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్)

**చిత్తూరు- సూర్యా వాస్తవం :** పీపుల్స్ డెమోక్రసీ పత్రిక ఎడిటర్‌గా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తీరని లోటు అని ఏపీ డబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ వరదరాజులు అన్నారు. చిత్తూరు నగరం గాంధీ విగ్రహం వద్ద కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రం పటానికి పూలమాలలు చల్లి జర్నలిస్టులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) చిత్తూరు జిల్లా కన్వీనర్ వరదరాజులు మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలంతో భారత దేశ అభివృద్ధికి కామ్రేడ్ సీతారాం ఏచూరి సేవలు అందించారని తెలిపారు. రచయితగా, పత్రిక ఎడిటర్ గా రాజకీయవేత్తగా కమ్యూనిస్టు యోధుడుగా సీతారాం ఏచూరి బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో జర్నలిస్టులు పునరంకితం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కోకన్వీనర్ జయప్రకాష్ నాయకులు. సీనియర్ జర్నలిస్టులు జయరాజ్, వీర రాఘవ నాయుడు, ఉమాశంకర్, బాలసుబ్రమణ్యం, నాగరాజన్, కుబెంద్రన్, తులసి రామ్ రెడ్డి, మురళి, ధరణిధర్, రాజేంద్ర నాయుడు, కృపానందరెడ్డి, కేశవులు, ప్రసాద్, జయచంద్ర, యాదవేందర్ రెడ్డి, దినేష్ కుమార్, ప్రకాష్, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తాం

### - రూరల్ సీఐ మల్లేష్ యాదవ్





**శాంతిపురం - సూర్య వాస్తవం :** కుప్పం నియోజకవర్గ పరిధిలో పలు కూడళ్లలో సీసీ కెమెరాల్లో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తున్నట్టు కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. శుక్రవారం ఆయన శాంతిపురం మండల పరిధిలోని ముల్లూరు కృష్ణా పురం గ్రామ పంచాయతీలో సీసీ కెమెరాల ఏర్పాటును పర్యవేక్షించారు. గ్రామపంచాయతీ లలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం వల్ల నేర వ్యవస్థ తగ్గుముఖం పట్టి విచారణ త్వరగా సాగుతుందని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ముల్లూరు కృష్ణాపురం పంచాయతీ పరిధిలో ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాళ్ల బూదుగూరు ఎస్సై నరేష్, టీడీపీ నాయకులు ఉయ్యాల జయరాం రెడ్డి, బయ్యా రెడ్డి, జమీర్ బాషా, బాబు, పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా వరసిద్ధి వినాయకుడి నిమజ్జనోత్సవం



**శాంతిపురం- సూర్య వాస్తవం :** శాంతిపురం మండలంలో పలు గ్రామాలలో 7వ రోజు గణనాథుని నిమజ్జన ఉత్సవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా రాళ్ళబూదుగూరు బి.సి కాలనీ మహాదేవ యూత్ ఆధ్వర్యంలో 22 అడుగుల భారీ విగ్రహం ఏర్పాటు చేసి ఏడు రోజులు స్వామివారికి నిత్యపూజ కార్యక్రమాలు,నిత్య అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించారు, చివరి రోజు వేలం పాటలో బీ.సీ కాలనీకి చెందిన జి.ఎస్ లోకేష్ 71,000 వేల రూపాయలకు వేలం పాటపాడి స్వామి వారి లడ్డూను దక్కించుకోగా,స్వామివారి వెండి నాణ్యాన్ని బీసీ కాలనీకి చెందిన అరుణ్ 9,000 వేల రూపాయలు వేలం పాటలో దక్కించుకున్నారు, స్వామి వారి విగ్రహాన్ని గ్రామ పురవీధులలో ఊరేగించారు. మేళ తాళాలతో,కోలాటాల నడుమ దేవతామూర్తుల వేషధారణ మధ్య, డప్పు వాయిద్యాలు పంబవాయిద్యాలతో బాణసంచా కాలుస్తూ గణనాధుని విగ్రహాన్ని స్థానిక కోనేరులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రాళ్ళ బూదుగూరు యువత, గ్రామ పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## బియాండ్ ఫెస్ట్‌లో

# ఎన్టీఆర్ 'దేవర'




మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం అనేక సంచలనాలను క్రియేట్ చేస్తోంది. దేవర ప్రీమియర్ షోను సెప్టెంబర్ 26 సాయంత్రం ఆరున్నర గంటలకు బియాండ్ ఫెస్ట్‌లో హాలీవుడ్, లాస్ ఏంజిల్స్‌లోని ఐకానిక్ ఈజిప్షియన్ థియేటర్‌లో ప్రదర్శించనున్నారు. బియాండ్ ఫెస్ట్ ఘనమైన సినిమా చరిత్రను కలిగిన ప్రతిష్టాత్మకమైన సినిమా వేదిక. ఇలాంటి వేదికలో రెడ్ కార్పెట్ ఈవెంట్ జరగటం గొప్ప విషయం. అలాగే ఇక్కడ ప్రీమియర్ కాబోతున్న తొలి ఇండియన్ సినిమాగా దేవర అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ఈ రెడ్ కార్పెట్ ఈవెంట్‌కు హాలీవుడ్‌కు చెందిన ప్రముఖ సినీ ప్రముఖులు హాజరు కాబోతున్నారు. దేవర టీమ్‌తో పాటు హై ఫై ప్రొఫైల్ ఉన్న వ్యక్తులు పాల్గొంటుండటం అనేది ప్రపంచ వేదికపై దేవర ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయనుంది. ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న జాన్వీ కపూర్ హీరోయిన్. సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. ఇంకా ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, అజరు, గెటప్ శీను తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 27న దేవర చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ కానుంది.

## సూర్యకు జోడీగా శ్రియచరణ్



తమిళ హీరో సూర్య నటిస్తున్న కొత్త సినిమాలో హీరోయిన్ శ్రియచరణ్ నటించబోతున్నారు. ఆమె గతంలో తమిళం, తెలుగు, కన్నడ, హిందీ బాషల్లో కథానాయికిగా రాణించిన విషయం తెలిసిందే. రజనీకాంత్‌కు జంటగా శివాజీ చిత్రంలో నటించారు. పెళ్లి తర్వాత కొంత విరామం తీసుకున్నారు. అయితే నటకు మాత్రం దూరం కాలేదు. సూర్య హీరోగా నటిస్తున్న 44 చిత్రంలో శ్రియ నటిస్తున్నారు. ఈ సినిమాకు కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించారు. ఇందులో పూజాహెగ్డే కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. మాదేశ్ దర్శకత్వం వహిస్తున్న సండైక్కారి అనే చిత్రంలో కూడా ఆమె నటించనున్నారు. ఇందులో నటుడు విమల్ కథానాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న ఈ చిత్రాన్ని డిసెంబర్ 31న విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ఇటీవల వెల్లడించింది.

## నెపోటిజంతో సినిమా అవకాశాలు కోల్పోయా

**- రకుల్‌ప్రీత్‌సింగ్**



'చిత్ర పరిశ్రమలో నెపోటిజం ఉంది. ఇదీ జరుగుతూనే ఉంటుందనేది కూడా వాస్తవం. ఈ కారణంతో నేను కొన్ని సినిమా ఛాన్సులను కోల్పోయాను. అరే, అవకాశాలు కోల్పోయాననే బాధ నాలో ఉండదు. అలా అని నేను కూర్చుని ఉండిపోయే వ్యక్తిని కాదు. బహుశా ఆ సినిమాలు నా కోసం ఉద్దేశించినవి కాకపోవచ్చని ముందుకు వెళ్తాను. నా తండ్రి సైన్యంలో పనిచేయటంతో ఆయన నుంచి నేను ఎన్నో నేర్చుకున్నాను. దీంతో ఇలాంటి చిన్నవాటి గురించి నేను పెద్దగా ఆలోచించను. అవకాశాలు కోల్పోవటం అనేది ప్రతిఒక్కరి జీవితంలో జరుగుతూ ఉంటుంది. అలాంటప్పుసడు దక్కని వాటి గురించి ఎక్కువగా ఆలోచించి ఉన్న సమయాన్ని వృథా చేసుకోను. ఒక స్టార్ కిడ్‌కు సులభంగా ఛాన్సులు వచ్చినట్లు కొత్తవారికి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ రావు. ఆ క్రెడిట్ అంతా వారి తల్లిదండ్రులకు మాత్రమే చెందుతుంది' అని హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ వెల్లడించారు. చిత్ర పరిశ్రమలో నెపోటిజం (బంధుప్రీతి) గురించి ఆమె తాజాగా చేసిన కామెంట్లు వైరల్ అయ్యాయి. ఇప్పటికే దీని గురించి చాలామంది నటీనటులు బహిరంగంగానే తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండానే ఆమె చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారు. మొదట కన్నడలో ఎంట్రీ ఇచ్చిన ఆమె టాలీవుడ్, బాలీవుడ్‌లలో స్టార్ హీరోల సినిమాల్లో నటించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే నెపోటిజం వల్ల చాలా సినిమా అవకాశాలు పోగొట్టుకున్నానని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.



## దులీఫ్ ట్రోఫీలో కుప్పకూలిన ఇండియా-డీ

(మొదటిపేజీ తరువాయి)
ఖాన్‌చెరో మూడు వికెట్లు తీసుకుని ఇండియా డీ జట్టును స్వల్పస్కోర్‌కు పరిమితం చేశారు. మిగితా బౌలర్లు ప్రసిద్ధ్ కృష్ణ, తనుష్, సామ్స్ చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా డీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 52.1 ఓవర్లలో 183 పరుగులు చేసింది. జట్టులో దేవదత్ పడిక్కల్ 92(15 ఫోర్లు), హర్షిత్ రాణా 31, రికీ బుయీ 23 పరుగులు చేయగా, మిగితా వారు పెద్దగా రాణించలేదు. దీంతో ఇండియా ఏ జట్టుకు 107 పరుగుల ఆధిక్యత లభించింది.

**మయాంక్, ప్రతమ్ సింగ్ అర్ధసెంచరీలు**

ఇండియా ఏ జట్టు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించి ఆటముగిసే సమయానికి వికెట్ నష్టానికి 115 పరుగులు చేసింది. జట్టులో ఓపెనర్లు ప్రతమ్ సింగ్ 82 బంతుల్లో 6 బౌండరీలతో 59, కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 87 బంతుల్లో 8 ఫోర్ల సహాయంతో 56 పరుగులు చేశారు.

**ఇండియా- సీ భారీ స్కోర్**

ఇండియా బీతో జరుగుతుతున్న మ్యాచ్‌లో ఇండియా సీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 525 పరుగుల భారీ స్కోర్ చేసింది. జట్టులో ఆల్‌రౌండర్ మవన్ సుతార్ 156 బంతుల్లో 11 బౌండరీలు 3 సిక్సర్ల సహాయంతో 82 పరుగులు చేయడం విశేషం. అన్షుల్ కాంబోజ్ 38, మయాంక్ మాక్కండే 17 పరుగులు చేశారు. ఇండియా బీ జట్టు బౌలర్లలో ముకేష్ కుమార్ 4, రాహుల్ చాహర్ 4, నవదీప్‌శైనీ, నితీష్‌కుమార్ రెడ్డి చెరో వికెట్ తీసుకున్నారు. ఇండియా బీ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ధీటుగా జవాబిచ్చింది. జట్టులో కెప్టెన్ అభిమన్యు మిథున్ 91 బంతుల్లో 4 ఫోర్లు, సిక్సర్‌తో 51, నారాయణ్ జగదీశన్ 126 బంతుల్లో 8 ఫోర్లతో 67 పరుగులు చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 124 పరుగులు చేసింది ఇండియా-బీ జట్టు.



# త్వరలో సీఎం కప్ పోటీలు

**- కాంట్రాక్టు కోచ్‌లను క్రమబద్ధీకరిస్తాం**
**- శాట్జ్ చైర్మన్ శివసేనా రెడ్డి**



**హైదరాబాద్-సూర్య వాస్తవం**
తెలంగాణ ఏర్పడిన పదేండ్లలో క్రీడా రంగానికి తీరని అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తొమ్మిది నెలల స్వల్ప సమయంలోనే క్రీడా రంగానికి స్వర్ణయుగం వచ్చిందని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్జ్) చైర్మన్ కే. శివసేనా రెడ్డి తెలిపారు. గచ్చిబౌలిలోని జిఎంసీ బాలయోగి స్టేడియంలో ఇటీవల ఇంటర్‌కాంటినెంటల్ కప్ అంతర్జాతీయ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ఎల్బీ స్టేడియంలోని శాట్జ్ కార్యాలయంలో శివసేనా రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ క్రీడా రంగంలో గుణాత్మక మార్పులు తీసుకురావటంలో భాగంగా శాట్జ్ చేపట్టబోయే కార్యక్రమాల వివరాలను ఈ సందర్భంగా శివసేనా రెడ్డి వెల్లడించారు.

**సీఎం కప్ పోటీలు**

అతి త్వరలోనే సీఎం కప్ పోటీలను నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. గతంలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు నిర్వహించగా.. ఇక నుంచి గ్రామ స్థాయి క్రీడా పోటీలను సైతం చేర్చనున్నాం. రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు నగదు బహుమతి సైతం అందించనున్నాం. శాట్జ్ యంత్రాంగం సీఎం కప్ రోడ్‌మ్యాప్ రూపకల్పన చేస్తోంది. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం.

**సమగ్రంగా క్రీడా విధానం**

తెలంగాణ క్రీడా విధానంపై గత ప్రభుత్వం పదేండ్లు కాలయాపన చేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో సహా విదేశీ పర్యటనలు చేసి అధ్యయనాల పేరిటి కాలక్షేపం చేసింది. పాలసీ రూపకల్పనకు ప్రయివేటు ఏజెన్సీకి కాంట్రాక్టు ఇచ్చినా.. ఇప్పటికీ అతిగతీ లేదు. స్పోర్ట్స్ పాలసీపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది. ఇప్పటికే క్రీడా విధానంపై సమావేశాల్లో చర్చించాం. క్రీడా రంగంలో అన్ని అంశాలను మిళితం చేస్తూ సమగ్రంగా స్పోర్ట్స్ పాలసీ తీసుకొస్తున్నాం. మరో ఆరు నెలల్లో స్పోర్ట్స్ పాలసీ ప్రజల ముందు ఉంచుతాం. కాంట్రాక్టు కోచ్‌లను సైతం క్రమబద్ధీకరణ చేస్తాం. శాట్జ్ తరఫున కొత్త కోచ్‌ల నియామకాలు చేపట్టనున్నాం.

**క్రీడలకు భారీ బడ్జెట్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడాభిమాని. రాష్ట్ర బడ్జెట్‌లో క్రీడా రంగానికి పెద్ద పీట వేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా రూ.364 కోట్లు క్రీడలకు కేటాయించారు. ప్రతి జిల్లాకు ఓ క్రీడా పాఠశాల ఏర్పాటుతో త్వరలో ఏర్పాటు కానున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీకి అనుసంధానం చేయాలనే సీఎం ఆలోచనతో ముందుకెళ్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో హైదరాబాద్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దనున్నాం.




**సాకర్‌కు పూర్వ వైభవం**

శాట్జ్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే అంతర్జాతీయ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించటం సంతోషంగా ఉంది. జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను సైతం తెలంగాణ వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరిపాం. భారత్, మారిషస్, సిరియాలు పోటీపడిన ఇంటర్ కాంటినెంటల్ కప్‌ను గచ్చిబౌలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాం. రాబోయే రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, శాట్జ్ యంత్రాంగం సిద్ధంగా ఉంది. ఇంటర్‌కాంటినెంటల్ కప్ నిర్వహణతో హైదరాబాద్‌లో సాకర్‌కు మళ్లీ పూర్వ వైభవం రానుంది.



## వినాయకుడి నిమజ్జనంలో గొడవ

**- సహచరులు బట్టలు చించేశారని యువకుడు ఆత్మహత్యాయత్నం**
**- చికిత్స పొందుతూ మూడు రోజుల తర్వాత మృతి**

**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం :**వినాయకుడి నిమజ్జనం సందర్భంగా యువకుల మధ్య జరిగిన గొడవ ఓ యువకుడి బలవన్మరణానికి కారణమైంది. ఈ విషాదకర ఘటనపై తంబళ్లపల్లె పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని కోసువారిపల్లె పంచాయతీ, దిగువ ముత్ర వారిపల్లెకు చెందిన ధనంజయ (19) ఈ నెల10న గ్రామంలో వినాయకుడి నిమజ్జనం జరుగు తుంటే వెళ్ళాడు. సహచరులు రంగులు చల్లడంతో గొడవ పడ్డాడు. దీంతో అతని బట్టలు చిరిగిపోయాయి. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన ఆ యువకుడు ఇంటి కొచ్చి పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి వెంటనే బాధితున్ని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్సలు అందించారు. అయినా అతని ఆరోగ్యం కుదుటపడక పోవడంతో డాక్టర్ల సలహా మేరకు అక్కడ నుంచి బెంగళూరుకు తీసుకెళ్లగా, శుక్రవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు, చీరల పంపిణీ

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** విజయవాడ సిటీ. సింగ్ నగర్ మరియు పైపుల వీధి శుక్రవారం రోజున ప్రొద్దుటూరు పట్టణం నుండి విజయవాడ వరద బాధితుల కోసం నిత్యవసర సరుకులు , చీరలు పంపిణీ చేశారు.



మన ప్రజా సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు,సంఘ సేవ న్యూస్ ఛానల్ అధినేత ఎండి అయూబ్ ఖాన్ మాట్లాడుతూ వరదల వలన చాలా దుర్భర స్థితి నుండి ఇప్పుడిప్పుడే కోరుకుంటున్నారు వారికి 100 కుటుంబాలకు నిత్యవసర సరుకులు మరియు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మన ప్రజా సేవా సమితి ప్రధాన కార్యదర్శి హరి యాదవ్ ఉపాధ్యక్షులు నరసింహ యువత ప్రధాన కార్యదర్శి యూసుఫ్. సహాయ కార్యదర్శి ఫరాన్. రఫి.మహిళ అధ్యక్షురాలు సైరాబాను. మెహమూదా తదితరులు పాల్గొన్నారు

## ఐసీటీ అకాడమీ సర్టిఫికేట్‌తో విశేష ఉపాధి అవకాశాలు

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** ఐసిటి అకాడమీ సర్టిఫికేట్ తో విశేష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఐసిటి అకాడమీ ఇన్స్టక్టర్ ఉమైర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్



కళాశాలలో ఐసిటి అకాడమీ వారు అందిస్తున్న సైబర్ సెక్యూరిటీ ఉచిత శిక్షణ శు క్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్ తో పాటు ప్రపంచవ్యాప్త కెరీర్ అవకాశాలు వుంటాయని వివరించారు. ఈ శిక్షణ పొందిన విద్యార్థులకు 75 శాతం మంది విద్యార్థులకు ఉపాధి కల్పిస్తామని హనీవెల్ కంపెనీ వారు ముందుకు వచ్చారని తెలిపారు. స్పాక్ కో ఆర్డినేటర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ అనేది డైనమిక్ మార్పులు చేసుకుంటున్న టెక్నాలజీతో మన డేటా, ఇన్ఫర్మేషన్ ను సురక్షితం చేస్తుందని వివరించారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి, చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్యశిబిరం

**- సిద్దవటం పశు సంవర్థక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె. లక్ష్మీదేవి**





**సిద్దవటం -సూర్యవాస్తవం :**
సిద్ధవటం మండలంలోని వంతాటిపల్లె గ్రామ పంచాయతీ పరిదిలో ఉన్న సంటిగారిపల్లె గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశామని సిద్దవటం పశు సంవర్థక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె. లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో ఈ ఉచిత పశు వైద్య శిభిరాన్ని నిర్వహించామన్నారు. గ్రామంలోని 34 పశువులకు గర్భనిర్ధారణ, గర్భ కోశ వ్యాధులకు చికిత్సలు, 28 దూడలకు నట్టల నివారణ మందులు, 129 సన్న జీవాలకు వైద్య చేయడం జరిగిందన్నారు. గాలికుంటు టీకాలు. బ్రుసెల్లోసిస్ టీకాల ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో మాచుపల్లె పశు వైద్యాధికారి డాక్టర్ శ్వేత, భాకరాపేట పశు వైద్యాధికారి డాక్టర్ శివశంకర్, సిబ్బంది భారతి. గంగోత్రి, మహబూబ్ బాషా, నరసింహులు, పుల్లయ్య, పాడి పశువుల రైతులు పాల్గొన్నారు.

# తులసిరెడ్డికి ఘనంగా సన్మానం

**- అమరేంద్రను అభినందించిన తులసి రెడ్డి**
**- తులసి రెడ్డిని కలిసిన కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు**



**కడప- సూర్య వాస్తవం :**
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ముఖ్య అధికార ప్రతినిధిగా నియమించబడిన సందర్భంగా తులసిరెడ్డిని వేంపల్లి కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ తులసి రెడ్డి నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తి చూపుతూ అనునిత్యం ప్రజలకు,పార్టీ శ్రేణులకు అందుబాటులో వుంటారని అన్నారు. షర్మిలా రెడ్డి నేతృత్వంలో తులసిరెడ్డి మార్గదర్శకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. రాబోవు ఎన్నికల్లో అటు కేంద్రం లో,ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం లక్ష్యంగా అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని తులసి రెడ్డి పిలుపునిచ్చారు. తనను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ముఖ్య అధికార ప్రతినిధిగా నియమించినందులకు ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వై యస్ షర్మిలా రెడ్డి ,ఏఐసీసీ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి మాణిక్కం ఠాగూర్‌కి తులసి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బాళం సుబ్బరాయుడు, వెంకటేష్, నాగరాజు, వేమయ్య, ఆరిసెర్ల సుబ్బరాయుడు, రవి, మహబూబ్ భాషా, మధార్ తదితరులు పాల్గొన్నారు.

**ఏచూరికి శ్రద్ధాంజలి**

బహుముఖ ప్రజ్ఞాశాలి,రాజకీయ అజాత శత్రువు,సిద్ధాంత బద్ధుడు,మాజీ రాజ్యసభ సభ్యులు, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ సీతారాం ఏచూరి నిర్యాణం పట్ల తులసి రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఏచూరి పవిత్రాత్మకు ప్రశాంతిని ప్రసాది ంచాలని భగవంతుని ప్రార్థించారు.ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

**అమరేంద్రను అభినందించిన తులసిరెడ్డి**

టిపుల్ ఐటీ ల రిజిస్ట్రార్ గా నియమించబడిన సంద్ర అమరేంద్ర కుమార్ ను వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల కు చెందిన ప్రతిభా వంతులైన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సాంకేతిక విద్యను అందించాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ట్రిపుల్ ఐటీ లను ప్రారంభించిందని,ఆ లక్ష్య సాధనకు అమరేంద్రకుమార్ రిజిస్ట్రార్ గా కృషి చేయాలని కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు సుబ్రమణ్యం, అమర్నాథ్ రెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, బాలం సుబ్బ రాయుడు,వెంకటేష్,నాగరాజు,మహబూబ్ భాషా, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



10- 15 ఏళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు గా పనిచేస్తున్న తమను ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయడం లేదని,తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి పరిష్కరించాలని,జీవో 115 ను రద్దు చేయాలని వేంపల్లి లో తులసి రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం లో కమాల్ బీ,వీరేష్,లక్ష్మి,సావిత్రి,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎక్కడైతే నీటి చుక్క ఉంటుందో అక్కడే నాగరికత

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** ఎక్కడైతే నీటి చుక్క వుంటుందో అక్కడే నాగరికత వుంటుందని పులివెందుల వాటర్ రిసోర్స్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని లింగాపురం లోని సాయిరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబరు 15 మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ముందస్తు ఇంజనీర్స్ డే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి జన్మదినాన్ని ఇంజనీర్స్ డేగా నిర్వహించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. ఎక్కడైతే నీటి చుక్క వుంటుందో అక్కడే నాగరికత వుంటుందని తెలిపారు. విశ్వేశ్వరయ్య ఒక ఇంజనీర్‌గా సమాజానికి అందించిన సేవలో కనీసం పది శాతం అయినా మనం చేయాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమయపాలన పాటిస్తూ చిత్తశు ద్ధితో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ హెచ్ఓడి చిన్న సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో వసంత (4 సివిల్), యూనస్ (2 సివిల్), మొదటి, రెండవ బహుమతులు గెలుపొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వరద ప్రవాహిత ప్రాంత బాధితులకు అండగా రూ.లక్ష సాయం

ప్రొద్దుటూరు -సూర్య వాస్తవం: విజయవాడ వరద భాదితులకు ప్రొద్దుటూరు తొగటవీర క్షత్రియ సంఘం తరపున రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని స్థానిక ఎమ్మెల్యే నంద్యాల




వరదరాజులరెడ్డిని కలసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పట్టుపోగుల పుల్లయ్య, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, బొర్ర రామాం జనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం :** విజయవాడ వరద బాధితులకు ఆపన్న హస్తం అందించేందుకు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష తమ పార్టీ నాయకులతో కలిసి నేరుగా రంగంలోకి దిగారు. శుక్రవారం విజయవాడ లో వరద వల్ల ఇబ్బంది పడుతున్న సింగ్ నగర్, నందమూరి నగర్, రాధానగర్, బాంబే కాలనీ, రాయనపాడు, రాజీవ్ నగర్, ప్రకాష్ నగర్, పాయకాపురం , హుడా కాలనీ, కండ్రిగ, కాలనీలో పర్యటించారు. వరద బాధితుల ను నేరుగా కలిసి ఇంటింటికీ బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని అక్కడి ప్రజలకు ధైర్యం చెప్పారు. ఎవరూ అధైర్య పడొద్దని సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు రాష్ట్ర ప్రభుత్వం, దాతలు అన్ని విధాలా ఆదుకుంటారని తెలిపారు. ఆయా కాలనీల్లో ప్రతి ఇంటికి వెళ్లి నిత్యావసర సరుకులతో పాటు కూరగాయలు, గ్యాస్ స్టౌవ్ లు, బెడ్ షీట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి బాలు స్వామి, సీనియర్ అడ్వకేట్ గణపతి నాయుడు , మున్సిపల్ కమిషనర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా గణేష్ నిమజ్జనం వేడుకలు

**సిద్దవటం -సూర్యవాస్తవం :** మండల కేంద్రమైన సిద్దవటంలోని కుమ్మరివీధి, వెలుగుపల్లె, కమ్మపాలెం ఎస్సీ కాలనీ, గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహాలకు శుక్రవారం వైభవంగా నిమజ్జనం కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వినాయకుని విగ్రహాలను ఏర్పాటు చేసి ఏడు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. విగ్రహాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అనంతరం శు



క్రవారం గ్రామంలో స్వామి వారి విగ్రహాలను పూలతో అలంకరించిన ట్రాక్టర్లో ఎక్కించి గ్రామంలో గ్రామోత్సవవ నిర్వహించారు. మహిళలకు స్వామి వారికి కాయ, కర్పూరాలను సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. తదనంతరం సిద్దవటం పెన్నానది హైలెవల్ వంతెన పైనుంచి పెన్నా నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వెల్డర్ దుర్మరణం..

**మదనపల్లె క్రైమ్- సూర్య వాస్తవం:** అంగళ్ళు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వెల్డర్ దుర్మరణం చెందిన విషాదకర సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. ఘటనపై ముదివేడు పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. కురబలకోట మండలంలోని అంగళ్లు-సిటిఎం రోడ్డు లోని పాల డెయిరి వద్ద శుక్రవారం వేకువ జామున కురబలకోట మండలం, అంగళ్ళు-సీటీఎం రోడ్డులోని పాల డెయిరి వద్ద గుర్తు తెలియని వాహనం శుక్రవారం రాత్రి వేకువ జామున ఢీకొనడంతో స్కూటర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుని ఆచూకీ తెలుసుకోగా..మదనపల్లి మండలం చిన్న తిప్ప సముద్రం గ్రామం చిలకవారిపల్లెకు చెందిన రామయ్య కొడుకు వెల్డింగ్ పనిచేసే శివమణి (22), అంగళ్లులో ఓ షెడ్డుకు అర్ధరాత్రి 12.30 వరకు వెల్డింగ్ పని చేసి బైకులో ఇంటికి బయలుదేరా దన్నారు. స్కూటర్ మార్గ మధ్యంలోని పాల డైరీ వద్దకు రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే దుర్మరణం చెందాడన్నారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించామన్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

## గంజాయి ముఠా గుట్టు రట్టు..!

### - వ్యక్తి అరెస్టు

### -1,450 గ్రాముల గంజాయి స్వాధీనం

**దువ్వూరు- సూర్య వాస్తవం :** జిల్లా ఎస్పీ వి.హర్ష వర్ధన్ రాజు పర్యవేక్షణలో మైదుకూరు సబ్ డివిజినల్ పోలీస్ అధికారి జి.రాజేంద్ర ప్రసాద్ సూచనల మేరకు మైదుకూరు రూరల్ సి.ఐ జె.శివ శంకర్ కి గంజాయి అక్రమ రవాణా, అమ్మకం, కొనుగోలు గురించి రాబడిన నిర్దిష్టమైన సమాచారం మేరకు మైదుకూరు రూరల్ సి.ఐ జె.శివ శంకర్, దువ్వూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.వినోద్ కుమార్ వారి సిబ్బంది దువ్వూరు తహసిల్దార్ రెవెన్యూ సిబ్బందితో కలిసి దువ్వూరు మండలం, చల్లబసాయపల్లె డ్యాం సమీపంలో గంజాయి అక్రమ అమ్మకం చేస్తున్న దుత్తలూరు చాపల దస్తగిరి అదుపులోకి తీసుకున్నారు.చిన్నసింగనపల్లె గ్రామానికి చెందిన 58 ఏళ్ళ వయసు కలిగిన దస్తగిరి కూలి పని చేసుకుంటూ , గంజాయి అమ్మకానికి పాల్పడ్డారని ఆ వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 1450 గ్రాముల మార్కెట్ విలువ సుమారు సుమారు 10,000 రూపాయలు ఉంటుందన్నారు. ఆ గంజాయిని స్వాధీన పరచుకొన్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఈ సందర్భంగా మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ అద్వర్యంలో కేసులో ప్రధాన పాత్ర వహించిన మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్.శివ శంకర్ , దువ్వూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ లను వారి సిబ్బందిని అభినందించారు.

## ఘనంగా గంధమహోత్సవం



**సిద్దవటం - సూర్య వాస్తవం :** మండలకేంద్రమైన సిద్దవటం ఎగువపేట ఫత్తుమియా మస్జీద్ వద్ద ఆసార్ -ఎ - షరీఫ్ ఉరుసు మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి గంధమహోత్సవాన్ని పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ అజీజ్ ఖాద్రి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. గంధమహోత్సవం అసార్ -ఏ షరీఫ్ లో తయారు చేసి దర్గాలో అర్పించి ఫాతేహా ను నిర్వహించారు. గంధ మహోత్సవంలో సిద్దవటం తహసీల్దార్ మురాషావలి పాల్గొన్నారు. మిలాద్ ఉన్ నబీ ఉత్సవాల్లో భాగంగా ప్రతి యేటా అసార్ -ఏ - షరీఫ్ మహోత్సవాలు నిర్వహించడం ఆన వాయితీగా వస్తుంది. శనివారం తెల్లవారుఝాము నుంచి ఆదివారం తెల్లవారు ఝాము వరకు మహమ్మద్ ప్రవక్త వస్తు విశేషాలను భక్తుల ముందు ప్రదర్శిస్తారు. మహమ్మద్ ప్రవక్త వస్తు విశేషాలను తిలకించేందుకు జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రలకు చెందిన భక్తులు కూడ వచ్చి తిలకిస్తుంటారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఒంటిమిట్ట సీఐ కృష్ణంరాజు నాయక్ ఆధ్వర్యంలో సిద్దవటం ఎస్సై చిరంజీవి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.



# ఆ జీవో-115ను రద్దుచేయాలి

### - స్టాఫ్ నర్సులను పర్మనెంట్ చేయకపోతే ఉద్యమిస్తాం

### - మదనపల్లె ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రి ఎదుట మోకాళ్లపై నర్సుల నిరసన

**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం :**
ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీవో-115ను రద్దు చేసి, కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను వెంటనే పర్మినెంట్ చేయాలని కోరుతూ కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు నిరసన తెలిపారు. మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సులు ఒక యూనియన్ గా ఏర్పడి ఆస్పత్రి ఎదుట శుక్రవారం స్టాఫ్ నర్సులు మోకాళ్ళపై నిలబడి వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2013లో ప్రభుత్వం కాంటాక్ట్ పద్ధతిలో తమను విధుల్లోకి తీసుకుని ఇప్పటి వరకు పర్మినెంట్ చేయలేదన్నారు. అయితే తామంతా తక్కువ జీతంతో పనిచేస్తున్నా రెగ్యులర్ చేయకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కొత్త జీవో 115 ను తీసుకొచ్చి తమ స్థానంలో కొత్తవారిని నియమించడానికి ప్రభుత్వం జీవో తెచ్చిందని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు.




ప్రభుత్వం తమపై మానవతా దృక్పథం చూపి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అంగన్వాడీ కేంద్రాలను
# గౌతం సుమిత్ కుమార్

### - పోషణ అభియాన్ సెక్షన్ ఆఫీసర్

**కడప -సూర్య వాస్తవం:**
సాక్షం అంగన్వాడి కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా లో ఉన్న బద్వేల్ మరియు పోరుమామిళ్ళ ఐసిడిఎస్ ప్రాజెక్టు లలోని అంగన్వాడి లను పర్యవేక్షణ చేసిన గౌతం సూమిత్ కుమార్, సెక్షన్ ఆఫీసర్, పోషన్ అభియాన్, మహిళా శిశు సంక్షేమ శాఖ, భారత ప్రభుత్వం , న్యూ ఢిల్లీ.సాక్ష్యం అంగన్వాడి లో భాగంగా కడప జిల్లాలో 183 అంగన్వాడి లకు పోషణ వాటిక, రైన్ వాటర్ హార్వెస్టింగ్, వాటర్ పురిఫైర్, టీవీ, ఇతర సామగ్రి కొనుగోలు అనుమతి ఇచ్చారు. వీటి అమలు లో భాగంగా సెక్షన్ ఆఫీసర్ గారు బద్వేల్ లో రాం నగర్, తంగెడుపల్లి, తిప్పరాజుపల్లో, డి.బోయనపల్లి,ఎ. కోడూర్ -2, ఇత్రంపేట, ప్రోరుమామిళ్ళ ప్రాజెక్టు పొరుమామిళ్ల -2, ముద్దం వారి పల్లి, చెన్న రెడ్డి పల్లి, పాత రామాపురం సెంటర్లను సందర్శించి సాక్ష్యం అంగన్వాడి అమలు లో చాలా బాగా పని చేశారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి.శ్రీలక్ష్మి,ఐసిడిఎస్ పిడి, శ్రీదేవి, బద్వేల్ సీడీపీపీ, లక్ష్మి దేవి,



పోరుమామిళ్ల , ఇంచార్జి సీడీపీవో, ప్రాజెక్టు లోని సూపర్వైజర్లు ,పిడి ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 'స్వచ్ఛతా హి సేవ'తో
# పారిశుద్ధ్య పనులు

**తిరుపతి-ఆంధ్రనాడు, సెప్టెంబర్ 13**

సెప్టెంబర్ 14 నుంచి అక్టోబర్ ఒకటవ తేదీ వరకు నగరంలో నిర్వహించునున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు విజయవంతం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులకు పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాల నిర్వహణపై శుక్రవారం నగరపాలక సంస్థ సమావేశం మందిరంలో ఇంజినీరింగ్, హెల్త్, ప్లానింగ్ విభాగపు అధికారులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2024 వ సంవత్సరం సెప్టెంబర్ 14 వ తేది నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు నిర్వహించునున్నామని అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, మారథాన్ రన్, వర్క్ షాపులు, వైద్య శిబిరాలు వంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అలాగే ఈనెల 17వ తేదీ నుంచి సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం, స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా అన్ని చోట్ల పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా ఖాళీ స్థలాలను శుభ్రం చేసి మొక్కలు నాటడం, రోడ్లు, రైల్వేస్టేషన్లు, చెత్త కుప్పలు తదితర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. స్వచ్ఛతా హి సేవ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. సఫాయి కర్మచారులకు సేఫ్టీ పరికరాలు అందించడం, ఆరోగ్య సదస్సులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందుకోసం ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డి.సి.పి. శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ.లు



విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, మహేష్, శ్రావణి, రాజు, రవీంద్ర రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మేనేజర్ చిట్టిబాబు, ఉద్యానవన అధికారి హరికృష్ణ, సర్వేయర్ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్వైజర్స్ చెంచయ్య, సుమతి, మేస్త్రిలు, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.



### తిరుపతి కేంద్ర బిందువుగా...

# 'సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్' ఏర్పాటుకు కృషి

- ఎంతటి క్లిష్టమైనను ప్రభుత్వ పెద్దల ద్వారా సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ ఏర్పాటుకు కృషి చేస్తాం : విజయసంకల్పం ప్రసాద్
- సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ కొరకు మా మద్దత్తు ఉంటుంది:నేషనల్ యాక్టీవ్ రిపోర్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బండి సురేంద్ర బాబు.
- సమిష్టిగా ఎడిటర్స్ మీడియా సంపాదకులందరూ కృషి చేస్తే సాధ్యం:మురళి రెడ్డి (వ్యవస్థాపకులు,మన తిరుపతి ప్రెస్ క్లబ్).
- కార్యాచరణతో పెద్దల ద్వారా సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ నూాధిస్తాం: సూర్య బెల్స్ రాజా నరేష్ యాదవ్ (కార్య నిర్వాహకులు)




**తిరుపతి -సూర్య వాస్తవం**

దక్షిణాది రాష్ట్రాల పత్రికా, మీడియా సంపాదకులు, వివిధ పాత్రికేయుల యూనియన్లు, అసోసియేషన్ల సమిష్టి కృషితో విశ్వవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి సన్నిధిలో దక్షిణ భారతదేశానికి కేంద్ర బిందువుగా తిరుపతిలో ప్రభుత్వము ద్వారా, దాతల ద్వారా నియమ నిబంధనలతో సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ ఏర్పాటు చేయాలనే సంకల్పంతో సెప్టెంబర్ 12 వ తారీఖున తిరుపతి జిల్లా తిరునగరి అన్నమయ్య సర్కిల్ ఎమ్మార్వో కార్యాలయం ప్రక్కన గల ప్రభుత్వ యూత్ హాస్టల్ ఏసీ మీటింగ్ హాల్ నందు చిన్న తరహా, మధ్యతరహా సంపాదకుల మీడియా సమావేశం సీనియర్ ఎడిటర్స్ మీడియా యాజమాన్యాల సమక్షంలో విజయసంకల్పం ప్రసాద్,సూర్య బెల్స్ రాజా నరేష్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మురళి రెడ్డి,వజ్రం మునికృష్ణయ్య, నారావారిపల్లె ప్రభాకర్ నాయుడు(బీజేపీ పడమర అధ్యక్షులు ఎడిటర్) పాల్గొనడం జరిగింది.

దక్షిణాది రాష్ట్రాలలోని ప్రింట్ మీడియా సంపాదకులందరిని ఐకమత్యం చేసి ముఖ్యమంత్రుల దృష్టికి,కేంద్ర మంత్రుల దృష్టికి,మంత్రుల దృష్టికి, ఎమ్మెల్యేల దృష్టికి,కలెక్టర్ల దృష్టికి, దాతల దృష్టికి తీసుకొని పోవుటకు అందరితో కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందరి ఆమెదంతో ఒక జోనల్ సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి సమావేశమును నిర్వహించామని ఈ సమావేశ నిర్వాహకులు విజయసంకల్పం ప్రసాద్,సూర్యబెల్స్ రాజా నరేష్ యాదవ్ తెలిపారు.

ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించి ఆ వేదికలోనే సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని మరియు భవన నిర్మణానికి కావాల్సినవి సమకూర్చుకోవడమే కాకుండా ఎడిటర్స్ మీడియా సంక్షేమ నిధి కూడా ఏర్పాటు చేసుకోవాల్లన్నదే మన ముందున్న ఏకైక లక్ష్యంగా కార్యాచరణ చేయాలని అనుకొన్నాం.కానీ కొందరు పెద్దలు,పత్రికా సంపాదకులు కొందరికి అందరికి ముందుగానే ఆహ్వానించాం..కానీ కొందరు వివిధ కారణాల నెపంతో రాకపోయినా సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ కార్యాచరణ కమిటీ సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలతో, ఆమోదంతో విమర్శలకు తావివ్వకుండా విజయవంతం చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మురళి రెడ్డి మాట్లాడుతూ ఐక్యతుంటే ఏదైనా సాధించుకోవచ్చని.. వెనుకడుగు వేసినంత కాలం ఏదియూ సాధించుకోలేమని.. కలిసికట్టుగా అందరు కృషి చేస్తే తప్పకుండ ఎడిటర్స్ మీడియా భవన్ కార్యరూపం దాల్చుతుందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నానన్నారు.

వజ్రం మునికృష్ణయ్య, ఆర్.జె.టీవీ జోలాలి శ్రీనివాస్,దాసరి సుందరం, సుధాకర్ టీవీ సుధాకర్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలోని సంపాదకులందరికి సమాచార మందించి ఐక్యతతో బీజం వేయాలని తెలిపారు. ప్రాంతీయ పత్రిక, మీడియా సంపాదకులు ఏకమై, ఐకమత్యంతో పోరాటాలతో కాకుండా ఒక సిద్ధాంతాలతో సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవనమును ఏర్పర్చుకోవాలని సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రాజా నరేశ్ యాదవ్ మరియు



వ్యవస్థాపకులు, ట్రెజరర్ విజయసంకల్పం ప్రసాద్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సునీల్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంసి ఈరన్న, మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మురళి రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జోనల్ స్థాయి గౌరవ అధ్యక్షులుగా అతిథిలుగా వజ్రంముని క్రిష్ణయ్య, మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా అతిథులు మాట్లాడుతూ సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ నిర్మాణం, ఏర్పాటుకు ప్రాంతీయ పత్రికల సంపాదకులు, మీడియా మిత్రులు కలిసి రావడం హర్షణీయమని, సంతోష దాయకమన్నారు. ఈ సందర్బంగానే ప్రాంతీయ పత్రికల సంపాదకులు, మీడియా యాజమాన్యం ఐక్యతతో ఓకే వేదిక పైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుపతి కేంద్రంగా రాష్ట్ర స్థాయి సమావేశం నవంబర్ నెలలో నిర్వహించాలని తీర్మానించడం శుభపరిణామన్నారు. ఆ వేదిక పై నుండే హక్కుల సాదనకు శ్రీకారం చుట్టాలన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రాంతీయ పత్రికల సంపాదకుల తలరాతలు, జీవితాల్లో మార్పులు చోటు చేసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న పత్రికలకు పూర్తి వివక్షకు గురవుతున్నారన్నారు. మారుతున్న మీడియా వ్యవస్థకు అనుగుణంగా చిన్న పత్రికల సంపాదకుల జీవితాల్లో మార్పులు, ప్రగతికి నోచుకోవడం లేదన్నారు. చిన్న పత్రికల సంపాదకులు మౌనం వీడి ఐక్యతతో చాటుకోవాలని పిలుపునిచ్చారు. మౌనం వీడకపోతే జీవితాల్లో చీకట్లు నిండుతాయన్నారు. సంపాదకుల జీవితాల్లో వెలుగులను నింపేందుకు ప్రయాత్నాలలోనే బాగంగా సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ ను ఉత్తరాది,దక్షిణాది రాష్ట్రాలకు అనుకూలంగా నిర్మాణంను తిరుపతి కేంద్రంగా ప్రారంభించి సమస్యల పరిష్కారానికి ఇక్కడి నుంచే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు.

అనంతరం రాయలసీమ 8 జిల్లాలను కలుపుతూ జోనల్ స్థాయి నూతన కమీటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. గౌరవాధ్యక్షులుగా వజ్రం మునికృష్ణయ్య,గౌరవ సలహా దారులుగా ఆర్.జె.టీవీ జోలాలి శ్రీనివాసులు, జోనల్ అధ్యక్షులుగా బాల నర్సింహులు,ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ నాయుడు,ఉపాధ్యక్షులుగా దాసరి సుందరం, సహాయ కార్యదర్శులుగా రామాంజనేయులు, రఫీ, కోశాధికారిగా గోవర్ధన్ నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శకులుగా ఖాదర్ బాషా, మునిరామ్ రెడ్డి(టాక్ ఆఫ్ ద టౌన్),ప్రచార కార్యదర్శిగా ప్రణీత్,జోలాలి శ్రీనివాసులును ఎంపిక చేశారు. ఈ సమావేశంలో ఎడిటర్స్ చంద్రశేఖర్, నాగలింగం, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు. అందరం సమిష్టిగా కృషి చేస్తే దాదాపు 1000 మందితో సమావేశం నిర్వహించగలగేలా కార్యాచరణ చేయాలని ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. దక్షిణాది రాష్ట్రాలలోని ప్రాంతీయ పత్రికల సంపాదకుల వర్గాన్ని ఒక వేదిక మీదకు చేర్చే వేదికగా కృషి చేయాలని కోరుచున్నాము. మనం,మన బలగం ఉమ్మడి కుటుంబంగా ప్రభుత్వానికి తెలియజేసి ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలకు అనుకూలంగా అందరి శ్రేయస్సును కోరుతూ, తిరుపతి కేంద్రంగా "సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ నిర్మాణం" ఇక్కడ చేపడుతున్నట్లు సమావేశంలో ప్రకటన చేసిన విషయాన్ని మననం చేస్తూ.. అర లేదా ఎకరా స్థలాన్ని భవన నిర్మాణానికి తిరుపతిలో కేటాయించాలని సమావేశానికి హాజరైన పెద్దలకు సూచిస్తూ.. అక్కడే వినతి పత్రాన్ని అందజేసి, స్థలం కేటాయింపు డిమాండ్, ఇందుకు ప్రభుత్వం నుంచి తగిన సహయంతో పాటు హాజరైన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను, దాతలను విరాళాలు ప్రకటించాలని డిమాండ్ చేయుటకు కృషి చేసే విధంగా కార్యరూపం చేస్తున్నామని..కావున ఎడిటర్స్ డిమాండ్స్ ప్రభుత్వానికి తెలియజేస్తూ అన్నీ యూనియన్ల డిమాండ్లను పరిశీలించి అమలు చేయాలని కోరుచున్నాము.

వీటి అజెండాపై గౌరవ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంపాదకులు బాధ్యతతో వచ్చు వారిని ఆహ్వానిస్తున్నామని.. కార్యాసాధనతో ఐక్యతతో సెంట్రల్ ఎడిటర్స్ మీడియా భవన్ ను తిరుపతి కేంద్రంగా మొదటిగా కార్యరూపం చేసే విధంగా అడుగులు వేయుటకు ఉత్సాహవంతమైన వారు ముందుకు వచ్చేలా కార్యరూపం చేయాలని కోరుకుంటున్నామన్నారు.

ఈ సమావేశంకు పెద్దలు, దక్షిణ భారతదేశంలోని ఎడిటర్స్ మీడియా యాజమాన్యం సహృదయంతో తదుపరి రాష్ట్ర సమావేశానికి పాల్గొన్న ప్రింట్,ఎలక్ట్రానిక్ భవిష్యత్తు కార్యాచరణపై చర్చించి తగిన నిర్ణయంపై,సూచనలు, సలహాలిచ్చిన అందరికి మా ప్రత్యేక అభినందనలని.. ఐకమత్యంతో ప్రతిఒక్కరు ముందుకు వచ్చి కార్యరూపంలో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నామని విజ్ఞప్తి చేస్తున్నామని కార్య నిర్వాహకులు తెలిపారు.

### రైతు బజారా..

# పశువుల పాకా..?

**- సీపీఐ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్**



**నంద్యాల-సూర్య వాస్తవం:** నంద్యాల పట్టణం లోని నడిబొడ్డున వున్నా రైతు బజారా లేకపోతే పశువుల పాకల అని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ అధికారులను నాయకులను సూటిగా ప్రశ్నించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణం లోని రైతు బజారు పశువుల పాకకంటే దారుణంగా తయారయ్యాయని రైతు బజారు కంటే పశువుల పాకాలనే శుభ్రంగా వుంచుతారని ఆయన ఏద్దేవా చేశారు నాయకులు మారిన రైతు బజారు తలరాత మారడం లేదని రైతులు ఇక్కడికి రావాలంటే బయపడుతున్నారని వారు ఆరోపించారు మార్కెట్ యార్డు కు ఆదాయం వున్న ఆచరణలో వెనుకబడి వున్నారన్నారు రైతు బజారు లో వున్న కాల్వలపై దిమ్మలు పగిలిపోయి ఇబ్బందులు లకు గురైతున్నారని రైతులు అనువుగా అమ్ముకోవడానికి వున్న పైన సిమెంట్ రేకులు పగిలిపోయి వర్షాకాలం వచ్చిందంటే పూర్తిగా బందర్ దొడ్డిలా తయారైతుందని ఇకనైనా అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే రైతు బజారు సమస్యలను తీర్చాలని వారు డిమాండ్ చేశారు.

## పదో తరగతి ప్రతిభావంతులకు పతకాలు



**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం:** పత్తికొండ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఆస్పరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పదవ తరగతిలో ప్రతిభావంతులకు రజత పతకం, ప్రశంసాపత్రంతో సత్కరించారు. పత్తికొండ, మద్దికేర, తుగ్గలి, మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అత్యధికంగా మార్కులు సంపాదించిన బిసి విద్యార్థిని విద్యార్థులకు పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులు గా ప్రిన్సిపాల్ షబానా వ్యవహరించారు. ముఖ్య అతిథులు గా వైద్య అధికారి డాక్టర్ కల్పన, ఎంఈఓ రమేష్ , మాజీ సర్పంచ్ సోమశేఖర్ ,వీరి చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ గోపాల్ , రిటైర్డ్ టీచర్ కుంపటి నారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు శంకరయ్య, ఉపాధ్యాయ సిబ్బంది పేరెంట్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ తోడేండపల్లెలో రైతు సదస్సు



**ఆళ్లగడ్డ-సూర్య వాస్తవం:** ప్రస్తుత వ్యవసాయ రంగంలో సేంద్రియ ఎరువుల ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారని వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెట్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బిల్లా రాజేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని తోడేళ్ల పల్లె గ్రామంలో సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు చేపట్టవలసిన జాగ్రత్తలు, సూచనలపై రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి బిల్లా రాజేష్ యాదవ్ తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నాయక్, మస్తాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సు కార్యక్రమంలో వారు నేటి వ్యవసాయంలో రసాయన ఎరువులు మరియు రసాయన మందులు వాడటం నానాటికి పెరుగుతుందన్నారు. వీటి ప్రభావం వల్ల మనకు తెలియకుండానే భూమిలో ఉన్న జీవరాశులపై అధికంగా ఒత్తిడి పెరగడంతో పాటు అధిక రసాయన ఎరువులు వాడటం వలన భూమిలోని జీవరాశులలో అతి ముఖ్యమైన సముదాయమైన సూక్ష్మంగా జీవులు పై పడి వాటి సంఖ్య తగ్గిపోతుంది అన్నారు. తద్వారా గణనీయమైన మార్పులు భూమిలో సంతరించుకొని భూమికి ఉన్న సహజ గుణాలు మరియు భూ ఆరోగ్య పరిస్థితి నానాటికి క్షీనిస్తుందన్నారు. తద్వారా రైతుకు పెట్టుబడి విషయంలో అధికమైన భారం కూడా పడుతుందన్నారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సంవత్సరాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తుందన్నారు. సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు. రైతు సోదరులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్వగృహానికి సీతారాం ఏచూరి భౌతికకాయం

**- పలువురు నివాళి**



**ఢిల్లీ-సూర్య వాస్తవం:** కామ్రేడ్ సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ నుంచి ఆయన స్వగృహానికి తరలించారు. అక్కడ ఆయన సహచరులు నివాళులు అర్పించారు. పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, ఎంఎ బేబీ, కామ్రేడ్ అశోక్ ధావలే, కామ్రేడ్ సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని ఆయన ఇంటికి తరలించి అక్కడ ఆయన సహచరులు నివాళులు అర్పించారు. పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బందా కారత్, కామ్రేడ్ ఎంఎ బేబీ, కామ్రేడ్ అశోక్ ధావలే, ఎ.విజయరాఘవన్, రాజ్యసభ ఎంపీ వి. శివదాసన్, ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మరియం ధావలే, ఎస్ఎఫ్ఐ జాతీయ నాయకులు, అనేక మంది సహచరులు నివాళులర్పించారు.











# ఘోర రోడ్డు ప్రమాదం

## ● లారీ- బస్సు ఢీ ●8 మంది మృతి● మరో 30 మందికి గాయాలు






**చిత్తూరు-సూర్య వాస్తవం**

బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామం వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 8 మంది మృతి చెందారు. మరో 30 మంది గాయపడ్డారు. చిత్తూరు వైపు నుంచి వస్తున్న అలిపిరి డిపో ఆర్టీసీ బస్సు, ఐరన్ లోడుతో వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గాయపడ్డ వారిని బంగారుపాళ్యం, మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్స నిమిత్తం తరలించారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ఐరన్ లోడుతో వస్తున్న లారీకి బ్రేకులు ఫెయిల్ అయ్యాయని, దాంతో రోడ్డుకు అడ్డదిడ్డంగా వస్తున్న ఆ వాహనాన్ని ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. జిల్లా కలెక్టర్ సునీల్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ సంఘటన స్థలాన్ని చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాలెం మండలం, మొగిలి గాట్ వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అలిపిరి డిపో నుండి బెంగళూరు వెళుతున్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు మొగిలి ఘాట్లో వెళుచుండగా స్టీల్ లోడ్ గల కంటైనర్ చిత్తూరు వైపు వస్తుండగా మొగిలి ఘాట్ నందు అదుపుతప్పి బస్సు పై దూసుకెల్లడంతో డివైడర్ను దాటుకొని రెండు వాహనాలు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతోప్రమాదం సంభవించింది. మూడు వాహనాలు అదుపు తప్పడంతో బస్సులో ఉన్న ప్రయాణికులకు సుమారు 25 మందికి తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే ఏడు మంది మృతి చెందారు. ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు వారి బృందం, యుద్ధ ప్రాతిపదికన వెంటనే చర్యలు తీసుకుని ప్రయాణికులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఘటన స్థలానికి చేరుకుని పర్యవేక్షించారు. తెలుసుకునేందుకు చిత్తూరు జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలియజేశారు. ట్రాఫిక్ కంట్రోల్ చేసేందుకు యాక్సిడెంట్ జరిగి ఉన్న మూడు వాహనాలను పక్కకు తప్పించేందుకు హిటాచిల సహాయాన్ని తీసుకున్నట్లు బంగారుపాళ్యం పోలీసులు తెలిపారు.





## మా సహోద్యోగికి న్యాయం జరగాలి

**- రాష్ట్రపతి, ప్రధానికి జూనియర్ డాక్టర్లు లేఖ**



**కోల్‌కతా :** కోల్‌కతాలో ఆర్‌జి కర్ మెడికల్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థినీ హత్యాచారానికి గురైన ఈ దారుణ ఘటనను నిరసనిస్తూ జూనియర్ డాక్టర్లు గత కొన్నిరోజులుగా నిరసనలు చేస్తున్నారు. తాము చేసే ఆందోళనలను విరమించి.. విధులకు హాజరుకావాలని సిఎం మమతా బెనర్జీ కోరుతున్నారు. అయితే, వరుసగా మూడోరోజు కూడా పశ్చిమబెంగాల్ ప్రభుత్వం వైద్యులతో చర్చలు జరపడంలో విఫలమైంది. ఈ నేపథ్యంలో జూనియర్ డాక్టర్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి, ప్రధాని నరేందమోడీకి లేఖ రాశారు. ఈ లేఖ కాపీని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రి జెపి నడ్డాకు కూడా పంపారు. 'అత్యంత నీచమైన, నేరానికి గురైన మా దురదృష్టకర సహెూద్యోగికి న్యాయం జరగాలి. అప్పుడే పశ్చిమబెంగాల్ ఆరోగ్యశాఖ డిపార్ట్‌మెంట్ కింద ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఎలాంటి భయం లేకుండా తమ విధులు నిర్వహించగలుగుతారు. నిరసనలు ప్రారంభమైనప్పటి నుండి సంస్థాగత బెదిరింపులు, హింస పెరిగాయి. మా చుట్టూ చీకటి అలుముకున్న ఈ క్లిష్ట సమయంలో మీ జోక్యం మా అందరికీ వెలుగునిస్తుంది. మాకు ముందుకెళ్లే మార్గాన్ని చూపుతుంది' అని వైద్యులు ఆ లేఖలో పేర్కొనారు. 'కోల్‌కతాలో జరిగిన హత్యాచార సంఘటన.. మహిళలపై నేరాల పరంపరంలో ఓ భాగం. గడచిన 12 సంవత్సరాల్లో నిర్భయ వంటి లెక్కలేనన్ని అత్యాచారాలు జరిగాయి. అయితే ఈ సమాజానికున్న చెడ్డగుణం ఏమిటంటే.. వాటన్నింటినీ మరిచిపోయింది' అని వైద్యులు లేఖలో తెలిపారు. కాగా, నిరసనలను విరమింపజేయడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం గురువారం వైద్యులను చర్చలకు పిలిచింది. చర్చల కోసం మమతాబెనర్జీ రెండు గంటలు వేచి చూశారు. అయినప్పటికీ వైద్యులు చర్చలకు సుముఖత చూపలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో తాను సిఎం పదవికి రాజీనామా చేయడానికైనా సిద్ధమేనని మమత ప్రకటించారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )